



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 సంచిక :141 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 26 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :141 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 26 JANUARY 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur*





## రైడ్స్ సమయంలో రూ.20 లక్షలే ఉన్నయ్.. మా అకౌంట్స్ చూసి ఐటీ అధికారులే షాకయ్యారు



పెన్ పవర్ డెస్క్:ఐటీ దాడులపై నిర్మాత దిల్ రాజు స్పందించారు. ఐటీ దాడులు అనేవి వెరీ కామన్ అని చెప్పారు. తన ఇ ళ్లు,ఆఫీసుల్లో అకౌంట్స్ చెక్ చేసిన అధికారులు తన స్టేట్ మెంట్ తీసుకున్నారని తెలిపారు. రైడ్స్ సమయంలో ఫ్యామీలీ మెంబర్స్ అందరి దగ్గర రూ. 20లక్షల్లోపే డబ్బుందని చెప్పారు. తనిఖీల తర్వాత తమ అకౌంట్స్

వివరాలు 2లో..

## అమెజాన్ కు పవన్ కళ్యాణ్ వార్నింగ్.. గిఫ్ట్ కార్డులపై సంచలన కామెంట్స్..




పెన్ పవర్ డెస్క్:ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెజాన్ సంస్థ గిఫ్ట్ కార్డుల పేరిట ప్రజల సొమ్ము దోచుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు పవన్. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసిన తన సిబ్బంది సైతం ఈ దోపిడీకి గురయ్యారని అన్నారు. ఒక సంవత్సరం గడువుతో కస్టమర్లకు గిఫ్ట్ కార్డులు

వివరాలు 2లో..

## జగన్ కేసులో అప్రూవర్ గా మారాలని నాపై ఒత్తిడి చేశారు



- కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తనపై కేసు నమోదు చేశారన్న విజయసాయి
- లుకౌట్ నోటీసులు కూడా జారీ చేశారని వెల్లడి
- తన రాజీనామాతో కూటమికే లాభమని వ్యాఖ్య
- వివేకా చనిపోయాడని తనకు ఒక వ్యక్తి ఫోన్ చేసి చెప్పాడన్న విజయసాయిరెడ్డి
- అవినాశ్ కు ఫోన్ చేస్తే.. పక్కనున్న మరో వ్యక్తికి ఇచ్చారని వెల్లడి
- వివేకా గుండెపోటుతో చనిపోయారని పక్కనున్న వ్యక్తి చెప్పారన్న విజయసాయి

పెన్ పవర్ డెస్క్:రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయి రెడ్డి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తన రాజీనామా లేఖను రాజ్యసభ ఛైర్మన్ కు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విజయసాయి కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధినేత జగన్ కేసులో అప్రూవర్ గా మారాలని తనపై ఎంతోమంది ఒత్తిడి చేశారని విజయసాయి తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కాకినాడ పోర్టు అంశంలో తనపై కేసు నమోదు చేశారని చెప్పారు. తనపై లుకౌట్ నోటీసులు జారీ చేశారని తెలిపారు. కేవీ రావుతో తనకు సంబంధాలు లేవని చెప్పారు. విక్రాంత్ రెడ్డిని కేవీ రావు వద్దకు తాను పంపించలేదని అన్నారు. సీఐడీ తనను విచారణకు పిలవలేదని తెలిపారు.తన రాజీనామాతో కూటమికే

వివరాలు 2లో..

## విజయసాయిరెడ్డిపై నిప్పులు చెరిగిన షర్మిల

- రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయి రాజీనామా
- తన కుటుంబంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడారంటూ షర్మిల ఫైర్
- నాయకుడిగా జగన్ ఓడిపోయారని విమర్శ



పెన్ పవర్ డెస్క్:రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఇదే సమయంలో ఆయనపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తన కుటుంబం, తన పిల్లలపై విజయసాయిరెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని మండిపడ్డారు. విజయసాయిరెడ్డి వైసీపీని వీడటం చిన్న విషయం కాదని షర్మిల అన్నారు. వీసా రెడ్డి వంటి నాయకులే జగన్ ను వదిలేస్తున్నారంటే... పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని చెప్పారు. నాయకుడిగా జగన్ ఓడిపోయారని అన్నారు. విశ్వసనీయతను కోల్పోయిన నాయకుడు జగన్ అని అన్నారు.

# రాష్ట్రానికి గూగుల్ వస్తే 'గేమ్ ఛేంజర్' అవుతుంది..

## పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామం: సీఎం చంద్రబాబు

- రానున్న రోజుల్లో ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడతాయన్న చంద్రబాబు
- గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ముందుకెళుతున్నామన్న సీఎం
- అగ్రిటెక్, మెడ్‌టెక్ రంగాలపై బిల్ గేట్స్ తో చర్చించినట్లు వెల్లడి
- పెట్టుబడులకు నెట్‌వర్క్ చేయడానికి దావోస్ పర్యటన ఉపయోగపడిందని వ్యాఖ్య
- దావోస్ పర్యటన వివరాలు వెల్లడించిన చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:ఏపీకి భారీ పెట్టుబడులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన కొనసాగింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా నాలుగు రోజుల పాటు ఆయన ప్రఖ్యాత కంపెనీల ఈసీఓలు, ఛైర్మన్లతో వరుస భేటీలు నిర్వహించారు. ఈరోజు దావోస్ పర్యటన వివరాలను సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో మీడియాకు వివరించారు. దావోస్ పర్యటన విజయవంతమైందన్న సీఎం.. విధ్వంసమైన ఏపీని గాడిలో పెడుతున్నామన్నారు. కేవలం 7 నెలల్లోనే ఏపీ బ్రాండ్ ను పునరుద్ధరించామని పేర్కొన్నారు. త్వరలోనే ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రాబోతున్నాయని తెలిపారు. భవిష్యత్ లో ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా తయారుచేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

**నాడు ఐటీ.. నేడు ఏఐ**

వివరాలు 2లో..

## జగన్ రెడ్డి, విజయసాయి కలిసి ఆడుతున్న డ్రామా ఇది

- ఎక్స్ వేదికగా విజయసాయిపై మండిపడ్డ బుద్దా వెంకన్న
- చంద్రబాబుతో విభేదాలు లేవంటే ప్రజలు నమ్మేంత పిచ్చోళ్లు కాదన్న బుద్దా
- కేసులు పక్కదారి పట్టించడానికి ఆడుతున్న నాటకంగా అభివర్ణించిన బుద్దా



వివరాలు 2లో..

## ఢిల్లీ ఎన్నికలు.. మూడో మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా




- ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు
- ఇప్పటికే రెండు మేనిఫెస్టోలు విడుదల చేసిన బీజేపీ
- ప్రజలను ఆప్ మభ్యపెడుతోందన్న అమిత్ షా

పెన్ పవర్ డెస్క్: ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ, ఆప్, కాంగ్రెస్ పార్టీలు శక్తివంచన లేకుండా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. ఢిల్లీ ఓటర్లను ఆకట్టుకునేలా అన్ని పార్టీలు ఆకర్షణీయమైన హామీలను గుప్పిస్తున్నాయి. ఈసారి ఎలాగైనా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. ఇప్పటికే బీజేపీ రెండు మేనిఫెస్టోలను విడుదల చేసింది. తాజాగా మూడో మేనిఫెస్టోను కేంద్ర హోం మంత్రి అమిత్ షా విడుదల చేశారు.

వివరాలు 2లో..

## విజయసాయి రాజీనామా చేసి బయటకు వెళ్లినా చట్టం నుంచి తప్పించుకోలేరు

- విజయసాయి హయాంలో విశాఖ వాసులు పడిన ఇబ్బందులను మర్చిపోలేమన్న మాజీ మంత్రి
- వైసీపీ మునిగిపోయే నావ అని తాను ఎప్పుడో చెప్పానని వ్యాఖ్య
- ఇప్పుడు అది నిజం అవుతుందన్న గంటా శ్రీనివాసరావు

పెన్ పవర్ డెస్క్: వైసీపీ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి తాను రాజకీయాల నుంచి తప్పుకుం టున్నట్లు చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఇప్పుడు చర్చనీ యాంశంగా మారింది. తాజాగా ఎంపీ పదవికి కూడా ఆయన రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో,



వివరాలు 2లో..

## వైసీపీ దివాళా తీయడం ఖాయం.. ఏ2 రాజీనామా చేయడమే దీనికి నిదర్శనం

- విజయసాయి లాంటి వాళ్లు ఆర్థిక ఉగ్రవాదులుగా మారే ప్రమాదం ఉందన్న పల్లా శ్రీనివాస్
- తప్పులన్నీ చేసి తప్పించుకుంటానంటే కుదరదని వ్యాఖ్య
- చేసిన తప్పులకు చట్ట పరంగా చర్యలు ఉంటాయన్న ఏపీ టీడీపీ అధ్యక్షుడు

పెన్ పవర్ డెస్క్: వైసీపీ కీలక నేత విజయసాయిరెడ్డి రాజ కీయాలకు గుడ్ బై చెప్పారు. రాజ్యసభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేశారు. ఈ విషయం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. విజయసాయి రెడ్డి రాజకీయ సన్యాసం తీసుకోవడంపై ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ స్పందిస్తూ... విజయ సాయి రెడ్డి

వివరాలు 2లో..



## నేడు మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు స్కీంలు ప్రారంభం

పెన్ పవర్ డెస్క్:నేడు నుంచి(జనవరి 26) నాలుగు కొత్త పథకాలు ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా అమలు చేస్తామన్నారు. ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను ప్రారంభిస్తామని చెప్పారు భట్టి. లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించామని చెప్పారు. గ్రామాల్లో పథకాల కోసం లక్షల అప్లికేషన్లు వచ్చాయన్నారు.జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తామని చెప్పారు భట్టి. వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా ఇస్తామన్నారు భట్టి. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పారు మంత్రి ఉత్తమ్. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. ఒక్కో వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు.




## డెన్మార్క్ ప్రధానికి ట్రంప్ బెదిరింపులు..!

- గ్రీన్‌లాండ్ కోసం ఆ దేశ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్ కు ట్రంప్ బెదిరింపులు
- తాజాగా ఈ ఇద్దరు దేశాధినేతల మధ్య 45 నిమిషాల పాటు ఫోన్ కాల్ సంభాషణ
- గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో తాము సీరియస్‌గా ఉన్నామన్న ట్రంప్
- తమకు దానిని విక్రయించడంపై ఎలాంటి ఆసక్తి లేదని తేల్చిచెప్పిన ప్రధాని
- తన ప్రతిపాదనను తిరస్కరించడంతో డెన్మార్క్ ప్రధానికి ట్రంప్ బెదిరింపులు



పెన్ పవర్ డెస్క్: డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్ కోసం ఆ దేశ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్ ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ ఇద్దరు దేశాధినేతల మధ్య 45 నిమిషాల పాటు ఫోన్ కాల్ సంభాషణ జరిగింది.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కొండెక్కుతున్న చదువులు

దేశ విద్యావ్యవస్థకు సంబంధించి ఒక షాకింగ్ రిపోర్ట్ బయటకు వచ్చింది. విద్యా మంత్రిత్వ శాఖ యూడైస్ ప్లస్ నివేదిక 2023-24 పాఠశాలల కొరతను భారీగా నమోదు చేసింది. దేశవ్యాప్తంగా అడ్మిషన్ల సంఖ్య 37 లక్షల తగ్గుదల ఉంది. 2023-24 సంవత్సరంలో ఇంత తగ్గుదల సంభవించినప్పుడు ఏ సంవత్సరంలో గరిష్ట ప్రవేశాలు జరిగాయి. అసలు ఈ సారి ఎందుకు ఇంత పెద్ద మొత్తంలో అడ్మిషన్లు తగ్గాయో చూద్దాందేశంలో విద్యార్థుల సంఖ్య తగ్గడం విద్యా రంగానికి పెద్ద సవాలుగా మారుతోంది. యూడైస్ ప్లస్ నివేదిక 2023-24 నివేదిక వివిధ సామాజిక, ఆర్థిక కారణాలను హైలైట్ చేసింది. డేటా ప్రకారం, 2022-23లో విద్యార్థుల సంఖ్య 25.17 కోట్లుగా ఉండగా, 2023-24 నాటికి అది 24.80 కోట్లకు తగ్గింది. అంటే ఒక సంవత్సరంలో పాఠశాలల్లో ప్రవేశం పొందే విద్యార్థుల సంఖ్య 37 లక్షలు తగ్గింది.గణాంకాల ప్రకారం, పాఠశాలల్లో ప్రవేశం పొందే బాలురు, బాలికల సంఖ్య తక్కువగా ఉంది. నివేదిక ప్రకారం, 2023-24లో అడ్మిషన్ తీసుకునే విద్యార్థులలో 21 లక్షల మంది అబ్బాయిలు, 16 లక్షల మంది అమ్మాయిలు తగ్గారు. అందులో మైనారిటీ విద్యార్థులు దాదాపు 20 శాతం, ఇందులో 79.6 శాతం ముస్లింలు, 10 శాతం క్రైస్తవులు, 6.9 శాతం సిక్కులు, 2.2 శాతం బౌద్ధులు, 1.3 శాతం జైనులు, 0.1 శాతం పార్సీలు ఉన్నారు.2023 సంవత్సరం నివేదిక విద్యార్థుల ప్రవేశం పరంగా మెరుగ్గా ఉంది. ఆ సంవత్సరం నివేదిక ప్రకారం భారతీయ గ్రామాల్లో 98.4శాతం మంది పిల్లలు పాఠశాలకు వెళ్తున్నారు. 2018లో ఈ సంఖ్య 97.2శాతం. ఆ సంవత్సరం నివేదిక ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశం పొందే విద్యార్థుల సంఖ్య తగ్గింది. అదే సమయంలో, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెరిగింది.కరోనా మహమ్మారి సమయంలో విద్య నాణ్యత క్షీణించిందని నివేదికలు సూచిస్తున్నాయి. వార్షిక విద్యా స్థితి నివేదిక 2022 ప్రకారం, ఆ సమయంలో ప్రైవేట్ , ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 31శాతం మంది పిల్లలు ప్రైవేట్ ట్యూషన్‌పై ఆధారపడి ఉన్నారు. ఈ విషయంలో బీహార్ ముందంజలో ఉంది, ఇక్కడ 71.5శాతం, పశ్చిమ బెంగాల్‌లో 74శాతం మంది పిల్లలు ట్యూషన్‌పై ఆధారపడి ఉన్నారు. అయితే, ఈ గణాంకాలు ఆ సమయంలో 616 జిల్లాల్లోని 19,060 గ్రామాల్లో 7 లక్షల మంది పిల్లలపై నిర్వహించిన సర్వే ఫలితాలు ఇవి.విద్యా హక్కు చట్టం 2009లోని సెక్షన్ 16 ప్రకారం ప్రాథమికోన్నత పాఠశాల స్థాయిలో 8వ తరగతి వరకు ఏ విద్యార్థినీ కూడా అదే తరగతిలో మళ్ళీ కొనసాగించేందుకు లేదా పాఠశాల నుంచి తొలగించేందుకు వీలులేదు. దీనినే నో డిటెన్షన్ విధానం అంటారు. పరీక్షలలో ఉత్తీర్ణతతో సంబంధం లేకుండా విద్యార్థులు పై తరగతులకు వెడతారు. ప్రాథమిక స్థాయిలో పిల్లల ఎన్‌రోల్‌మెంట్ పెంచడం, ఆహ్లాదకరమైన అభ్యసనం, పరీక్షల పట్ల భయం తగ్గించడం, డ్రాప్ ఔట్స్ కాకుండా చూడటం నో డిటెన్షన్ పాలసీ ప్రధాన లక్ష్యాలు.అయితే ఈ విధానం వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదని నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే, అసెర్ నివేదికలు తేలుస్తున్నాయి. విద్యార్థులలో అభ్యసన పట్ల శ్రద్ధ తగ్గిందని, ఫలితాలకు ప్రాధాన్యత లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు బోధనపై దృష్టి సారించడం లేదని విమర్శకుల వాదన. అదే విధంగా 9, 10 తరగతుల్లో డ్రాప్ ఔట్స్ అధికం అవుతున్నాయని వీరి విమర్శ. ప్రాథమిక స్థాయిలో 100 శాతం ఎన్‌రోల్‌మెంట్ ఉండగా, 9, 10 తరగతుల్లో డ్రాప్ ఔట్ శాతం 17గా ఉండటం గమనార్హం.నో డిటెన్షన్ విధానం వల్ల అభ్యసన సామర్థ్యాలు తగ్గుతున్నాయని, దానిని మార్చవలసిందిగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విజ్ఞప్తులు అందాయి. దేశంలో 23 రాష్ట్రాలు డిటెన్షన్ విధానాన్ని తీసుకురావాలని ప్రతిపాదించాయి. 2018లో విద్యా హక్కు చట్టానికి సవరణలు తెచ్చాక 16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో డిటెన్షన్ విధానం అమలులోకి వచ్చింది. అయితే ఉభయ తెలుగు రాష్ట్రాలు నో డిటెన్షన్ విధానమే కొనసాగిస్తున్నాయి. మరికొన్ని రాష్ట్రాలు ఏ నిర్ణయమూ తీసుకోలేదు.నూతన విధానం ప్రకారం 5, 8వ తరగతి విద్యార్థులు సంవత్సరాంతంలో నిర్వహించే పరీక్షల్లో ఖచ్చితంగా ఉత్తీర్ణులు కావాలి. ఉత్తీర్ణత సాధించని వారికి రెండు నెలల పాటు శిక్షణ అందించి, మళ్ళీ పరీక్ష నిర్వహిస్తారు. ఇందుకోసం ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. రెండవసారి కూడా ఉత్తీర్ణత సాధించకుంటే అదే తరగతిలో కొనసాగిస్తారు. అదే తరగతిలో కొనసాగించినపుడు విద్యార్థి అభ్యసన లోపాలు గమనించి వాటిని పూర్తి చేసేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలి. 8వ తరగతి పూర్తి చేయకుండా ఏ విద్యార్థినీ బడిలో నుంచి తొలగించరాదని కేంద్ర ప్రభుత్వం గెజిట్‌లో పేర్కొంది. అందరికీ విద్య అందాలి, కానీ అదే సమయంలో విద్యార్థులు ఆశించిన సామర్థ్యాలు పొందేందుకు నూతన విధానం దోహదపడుతుందని, అభ్యసనలో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించేందుకు ఈ విధానం ఉపయుక్తంగా ఉంటుందని కేంద్రం వాదన.కానీ డిటెన్షన్ విధానం తిరోగాత్మక చర్యగా విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రాథమిక విద్యకు కూడా దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని విద్యాహక్కు చట్టం ఉద్యమకారులు వాదిస్తున్నారు. డిటెన్షన్ విధానం వల్ల పిల్లల్లో పరీక్షల పట్ల భయం పెరిగే అవకాశం ఉంది. ఫెయిల్ అయిన విద్యార్థులు బడికి దూరమయ్యే ప్రమాదం ఉంది. వారిలో న్యూనతాభావం ఏర్పడుతుంది. మళ్ళీ అదే తరగతి చదవాల్సి రావటం వారిలో నిరాసక్తతను పెంచుతుంది. బాలకార్మికులు పెరిగే ప్రమాదం ఉంది. డిటెన్షన్‌ను అధిగమించేందుకు పరీక్షలలో అనైతిక విధానాలకు పాల్పడే అవకాశం ఉంది. ప్రాథమిక స్థాయిలో ఆహ్లాదంగా జరగాల్సిన అభ్యసనం ఆందోళనాయుతంగా ఉంటుంది. డిటెన్షన్ విద్యావిధానం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై, మొదటి తరం అభ్యాసకులపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణుల అభిప్రాయం.నో డిటెన్షన్ విధానంలో ఉన్న లోపాలను అధిగమించేందుకు విద్యావ్యవస్థలో అవసరమైన మార్పులు తీసుకురావాలి. విద్యార్థుల అభ్యసనం, ఉపాధ్యాయుల బోధన అభివృద్ధిచెందేందుకు పర్యవేక్షణ ఉండాలి. అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి. పరీక్షా విధానంలో సంస్కరణలు తీసుకురావాలి. నేర్చుకోవడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు ప్రోత్సాహం అందించకుండా, డిటెన్షన్ ద్వారా అవరోధాలు సృష్టించడం వారిని శాశ్వతంగా విద్యకు దూరం చేస్తుంది. అందుకని డిటెన్షన్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃసమీక్షించాలి.

# జగన్ రెడ్డి, విజయసాయి కలిసి ఆడుతున్న డ్రామా ఇది

రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. విజయసాయి రాజీనామా అంశంపై ఇటు అధికార టీడీపీ, అటు ప్రతిపక్ష వైసీపీ నేతలు స్పందిస్తున్నారు. విజయసాయిరెడ్డి రాజీనామాపై టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న స్పందిస్తూ ఇది జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి కలిసి ఆడుతున్న డ్రామాగా అభివర్ణించారు. జగన్ కు తెలిసే అంతా జరుగుతుందన్నారు. వీళ్లిద్దరి కేసులు పక్కదారి పట్టించడానికి ఆడుతున్న నాటకం ఇదంతా అని ఎక్స్ వేదికగా విమర్శించారు.

చంద్రబాబుతో తనకు వ్యక్తిగత విభేదాలు లేవు అని విజయసాయి అంటే నమ్మేంత పిచ్చోళ్లు ప్రజలు కాదని అన్నారు. చంద్రబాబును విజయసాయి అన్న ప్రతి మాట తమకు ఇంకా గుర్తుందని అన్నారు. చేసినవి అన్నీ చేసి ఈ రోజు రాజీనామా చేసి వెళ్లిపోతా అంటే కుదరదన్నారు. మీరు చేసిన భూకబ్జాలు, దోపిడీలు ఉత్తరాంధ్రలో నువ్వు చేసిన అరాచకాలు ప్రతి దానికి లెక్క తేలాలన్నారు. విజయసాయిరెడ్డికి దేశం విడిచి వెళ్లడానికి సీబీఐ అనుమతి ఇవ్వకూడదని బుద్దా విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబుని, ఆయన కుటుంబ సభ్యులను విజయసాయిరెడ్డి అన్న మాటలు ఎవరు మర్చిపోయినా నేను మరచిపోనని బుద్దా వెంకన్న అన్నారు. విజయసాయి ఎన్ని నాటకాలు ఆడినా ఎవరు క్షమించినా తాను మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

# జగన్ కేసులో అప్రూవర్ గా మారాలని నాపై ఒత్తిడి చేశారు

- మొదటి పేజి తరువాయి
లాభమని చెప్పారు. రాజకీయాల నుంచి తప్పుకుంటే తాను బలహీనుడిగా మారుతానని... అలాంటప్పుడు రాజీనామా చేస్తే తనను కేసుల నుంచి ఎందుకు తప్పిస్తారని ప్రశ్నించారు. న్యూస్ ఛానల్ పెట్టే అంశంపై పునరాలోచన చేస్తానని చెప్పారు. బెంగళూరు, విజయవాడలో ఒక్కొక్క ఇల్లు, వైజాగ్ లో ఒక అపార్ట్ మెంట్... ఇవే తన ఆస్తులని తెలిపారు. బీజేపీ ఎంపీ పదవి గురించి కానీ, గవర్నర్ పదవి గురించి కానీ తనకు ఎవరి నుంచి ఎలాంటి హామీలు లేవని చెప్పారు.

**వైఎస్ వివేకా గుండెపోటుతో చనిపోయారని ఎందుకు చెప్పానంటే..: విజయసాయిరెడ్డి**

రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు గురైతే... గుండెపోటుతో చనిపోయారని మీరెందుకు అబద్ధం చెప్పారని విజయసాయిని మీడియా ప్రశ్నించింది. దీనిపై విజయసాయి స్పందిస్తూ... వివేకా చనిపోయినట్టు ఒక వ్యక్తి తనకు ఫోన్ చేసి చెప్పాడని... వెంటనే తాను కడప ఎంపీ అవినాశ్ రెడ్డికి ఫోన్ చేశానని తెలిపారు. అవినాశ్ రెడ్డి పక్కన ఉన్న మరో వ్యక్తికి ఫోన్ ఇచ్చారని... వివేకా గుండెపోటుతో చనిపోయారని సదరు వ్యక్తి తనకు చెప్పారని... అదే సమాచారాన్ని తాను మీడియాకు తెలియజేశానని విజయసాయి తెలిపారు. వివేకా గుండెపోటుతో చనిపోయారని అవినాశ్ రెడ్డి మీకు చెప్పారా? అని ప్రశ్నించగా... ఈ విషయంపై గుచ్చిగుచ్చి అడగొద్దని కోరారు. తాను అవినాశ్ కు ఫోన్ చేసిన మాట నిజమని... అవినాశ్ పక్కనున్న వ్యక్తికి ఫోన్ ఇచ్చిన విషయం కూడా వాస్తవమని తెలిపారు. అవినాశ్ పక్కనున్న వ్యక్తి చెప్పిందే తాను మీడియాకు తెలిపానని అన్నారు.

# రాష్ట్రానికి గూగుల్ వస్తే 'గేమ్ ఛేంజర్' అవుతుంది..

- మొదటి పేజి తరువాయి
తాను 4వ సారి సీఎం అయ్యాక ఏపీ బ్రాండ్ ను ప్రపంచమంతా ప్రమోట్ చేస్తున్నానని తెలిపారు. పరిశ్రమలు స్థాపనకు, పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, అనుకూలతలను వివరిస్తున్నానని చెప్పారు. దావోస్ పర్యటనలో 27 సమావేశాల్లో పాల్గొన్నానని చెప్పారు. 4 రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులు, 3 కాంగ్రెస్ సెషన్స్ కి హాజరయ్యారైటనట్లు తెలిపారు. మంత్రులు లోకేష్, భరత్... 33 మీటింగ్స్ లో పాల్గొన్నారని చంద్రబాబు చెప్పారు. అలాగే లోకేశ్ 5 రౌండ్ టేబుల్స్, 4 కాంగ్రెస్ సెషన్స్ కి హాజరయ్యారని తెలిపారు. కాంగ్రెస్ సెషన్ లో ఎనర్జీ, ఏఐ గురించి చర్చించామన్నారు. మహారాష్ట్ర, తెలంగాణ ముఖ్యమంత్రులతో కలిసి అడ్రస్ చేశామని తెలిపారు. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. ఏపీని పెట్రో కెమికల్ హబ్ గా తయారుచేసే అంశంపై చర్చించామన్నారు. ఏపీకి విశాలమైన సముద్రతీరం ఉంది. దాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై దృష్టి పెట్టామని సీఎం తెలిపారు.

**పెట్టుబడులకు స్వర్గధామం ఏపీ**

రాబోయే రోజుల్లో ఏపీకి భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. ఈ సారి దావోస్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, నేచర్ ఫామింగ్, ఏఐ, డీప్ టెక్ గురించే అందరూ మాట్లాడారు. ప్రపంచంలోని ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు ఒక చోట కలిసే కేంద్రం దావోస్. సివిల్ ఏవియేషన్ జ్యూరిక్, పెట్రోలియమ్ గ్యాస్ మలేషియన్ కంపెనీ, డీపీ వరల్డ్, ఏపీ మోలార్, మెరెస్క్, డెమెన్ హోల్డింగ్ బీవీ, గ్లోబల్ హెడ్, వాల్ మార్ట్ , పెప్సికో వంటి కంపెనీల ప్రతినిధులను కలిశాను. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. అమరావతిలో పాటు రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి ఉన్న అవకాశాలను వివరించాము.

రూ. 96 వేల కోట్ల పెట్టుబడితో రామాయపట్నంలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ను బీపీసీఎల్ ఏర్పాటు చేయబోతోంది. అనకాపల్లి దగ్గర రూ. 1.35 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పటు కాబోతోంది. అలాగే రూ. 1.87 లక్షల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతోంది. కాకినాడ కేంద్రం గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయబోతోన్నాము. గ్రీన్ ఎనర్జీలో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నాము. సీఐఐ, ఐఎండీ సహకారంతో అమరావతిలో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నాము. సింగపూర్ లో బిజినెస్ స్కూల్ లో ఐఎండీ బెస్ట్ యూనివర్సిటీ . ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విద్యాసంస్థలను వారే మన అమరావతికి తీసుకొస్తారు. న్యాచురల్ ఫామింగ్ లో ఏపీ దేశానికే నమూనాగా తయారుచేయాలని ప్రణాళిక సిద్ధం చేశామని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.

**ప్రధాని మోదీ నాయకత్వంలో బలమైన శక్తిగా భారత్**

భవిష్యత్ లో మనదేశానికి ప్రపంచ వ్యాప్తంగా స్వర్ణయుగం రాబోతోంది. యువత మనకు అదనపు బలం. జీడీపీ వృద్ధిరేటులోనూ మన దేశం సుధీర్ఘ కాలం అగ్రస్థానంలో నిలవబోతోంది. ఆనాడు హైటెక్ సిటీని 14 నెలల్లో కట్టాము. నేటికీ ఐటీ అంటే హైటెక్ సిటీనే. సైబరాబాద్ నగరాన్నే నిర్మించాం. ఆనాడు మేము మీడియా సిటీ మొదలుపెడితే మీరు హైటెక్ సిటీ నిర్మించారని దుబాయ్ లో కొందరు పారిశ్రామిక వేత్తలు గుర్తుచేశారు. 1995 ఐటీ... 2025లో ఏఐ అని నేను దావోస్ లో చెప్పాను. ఆనాడు నేను ప్రపంచమంతా తిరిగి ఐటీ గురించి చెప్పి హైదరాబాద్ కు కంపెనీలు తీసుకొచ్చాను. హైస్కూళ్లు లేని రంగారెడ్డి జిల్లాలో 200 ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చాను. దీని వల్ల చదువుకున్న యువత వచ్చారు. అవకాశాలు వచ్చాయి.

ఐటీలో శిక్షణ ఇస్తూనే ఇంగ్లీషులోనూ శిక్షణ ఇప్పించాము. ఉద్యోగం అడగటం కాదు... ఉద్యోగం ఇచ్చే స్థాయికి రావాలని నేను ఆనాడు మన వాళ్లకు చెప్పాను. నేను జ్యూరిచ్ కి వెళ్లినప్పుడు 12 దేశాల నుంచి 600 మంది తెలుగువారు వచ్చారు. వారిలో 30 శాతం పారిశ్రామికవేత్తలే. అమెరికాలో ఎక్కువ తలసరి ఆదాయం మన తెలుగువారికే వస్తోంది. అమెరికన్ల తలసరి ఆదాయం 60 వేల డాలర్లు కాగా మన వారిది లక్షా 20 వేల డాలర్లు. మన తెలుగు అమెరికాలో 12వ భాష. 100 దేశాల్లో తెలుగువారు ఉన్నారు. రాబోయే ఐదేళ్లలో అన్ని దేశాల్లో మనవారే ఉంటారు.

2047నాటికి వెల్త్ లో మన దేశం అగ్రభాగంలో నిలవనుంది. అందులో 30 శాతం మన తెలుగువారే ఉంటారు. సాధారణమైన వ్యక్తులను అసాధారణమైన వ్యక్తులుగా తయారుచేసేందుకు నేను ప్రయత్నిస్తున్నాను. ప్రపంచానికి సేవలందించే హబ్ గా ఇండియా తయారుకాబోతోంది. విజయవాడలో కూర్చునే గ్లోబల్ స్థాయిలో పనిచేసే రోజులు రాబోతున్నాయి. నేను విదేశాల్లో ఉన్న మన తెలుగువారికి ఒకటే చెప్పాను. అక్కడే ఉండి పనిచేస్తూ స్వదేశానికీ సేవలు చేయాలని చెప్పాను. గ్రామాల్లో విప్లవం మొదలైంది. విదేశాల్లో ఉంటున్న పిల్లలు సొంతూరు వస్తే ఉండటానికి మంచి ఇళ్లు కడుతున్నారు.

**విధ్వంసం నుంచి వికాశం వరకూ**

ఐదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి 7 నెలల్లో ఊహించని ప్రగతి సాధించాము. మన రాష్ట్రాన్ని పెట్రో హబ్ గా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాము. మ్యానిఫ్యాక్చరింగ్ లో గ్రీన్ ఎనర్జీ వినియోగం పెంచాల్సి ఉంది. ఏపీకి గూగుల్ వస్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. దావోస్ లో గూగుల్ హెడ్ తో మాట్లాడాము. అలాగే టీసీఎస్ రాకతో విశాఖలో ఐటీ విప్లవం వస్తుంది. 10 వేలమందికి ఉద్యోగ, ఉపాధి లభించనుంది. కేంద్ర సహకారంతో రాష్ట్రం ముందుకెళ్తోంది. అమరావతిలో పనులు వేగంగా జరుగుతున్నాయి. 2027 నాటికి పోలవరం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము.రైల్వే జోన్ కు ప్రధాని శంకుస్థాపన చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 13,500 కోట్ల ప్యాకేజీని కేంద్రం ఇచ్చింది. 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళు తున్నాము. 2025-26లో జీఎస్ డీపీ 15 శాతం వృద్ధి చెందితే రాష్ట్ర సంపద రూ. 18.47 లక్షల కోట్లకు చేరుతుంది. సామాన్యుల ఆదాయం పెంచి, మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా ముందుకుపోతున్నాము. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పేదల అభివృద్ధికి పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నాము. సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా పాలన అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు.

**వ్యవస్థలను నాశనం చేసి మాపై విమర్శలా?**

గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వాళ్లు తమను విమర్శిస్తున్నారని చంద్రబాబు అన్నారు. ఐదేళ్లలో రూ.1000 కోట్ల ప్రాజెక్టయినా తెచ్చారా అని ప్రశ్నించారు. పెట్టుబడుల కోసం దావోస్ వెళితే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక వ్యక్తి మీద కోపంతో ఒక వ్యవస్థను నాశనం చేయడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదని చంద్రబాబు తెలిపారు. సింగపూర్ ప్రభుత్వానికి నేటికీ విశ్వసనీయత ఉందన్నారు. అమరావతికి అడగగానే మాస్టర్ ప్లాన్ ఉచితంగా తయారుచేసిచ్చారని సీఎం గుర్తు చేశారు. కానీ వారి మీద కేసులు పెట్టి వేధించారని దుయ్యబట్టారు. అమరావతి బ్రాండ్ నాశనం చేశారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డెన్మార్క్ ప్రధానికి ట్రంప్ బెదిరింపులు..!

- మొదటి పేజి తరువాయి
ఈ సందర్భంగా గ్రీన్‌లాండ్ విషయమై ఆయన తన అభిప్రాయాన్ని గట్టిగానే వినిపించినట్లు అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది.ఇప్పటికే ట్రంప్ పలుమార్లు గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఇదే విషయమై ఈ ఇద్దరి మధ్య చర్చ జరిగింది. గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో తాము సీరియస్‌గా ఉన్నట్లు ట్రంప్ చెప్పగా.. దానిని ఫ్రెడెరిక్సన్ తోసిపుచ్చారు. తమకు దానిని విక్రయించడంపై ఎలాంటి ఆసక్తి లేదని తేల్చిచెప్పారు. ఇక తన ప్రతిపాదనను తిరస్కరించడంతో డెన్మార్క్ ప్రధానితో ట్రంప్ దూకుడుగా మాట్లాడారని, ఒక దశలో బెదిరింపులకు కూడా పాల్పడినట్లు అధికారులు తెలిపారు. డెన్మార్క్‌ను సుంకాలతో శిక్షిస్తామని ఈ ఫోన్‌కాల్‌లో ట్రంప్ హెచ్చరించినట్లు కథనం తెలిపింది.

కాగా, డెన్మార్క్‌లో భాగంగా గ్రీన్‌లాండ్ స్వయంప్రతిపత్తి కలిగిన దీవిగా కొనసాగుతోంది. అయితే, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవాలని తన మనసులోని మాటను ట్రంప్ చెప్పడం ఇదే తొలిసారి కాదు. 2016లో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఆయన ఈ ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. గ్రీన్‌లాండ్‌లో రాగి,

లిథియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉండడంతో అగ్రరాజ్యం వాటిపై దృష్టిపెట్టింది. ఈ నేపథ్యంలోనే గతంలో కూడా అప్పటి అధ్యక్షుడు హ్యారీ ట్రూమాన్ ఈ ద్వీపం కొనుగోలును ప్రతిపాదించారు. ఏకంగా 100 మిలియన్ డాలర్లు విలువ చేసే బంగారాన్ని ఇచ్చేందుకు ఆఫర్ చేశారు. కానీ, డెన్మార్క్ దానిని తిరస్కరించింది.

గ్రీన్‌లాండ్ విక్రయానికి లేదని, భవిష్యత్తులో కూడా అమ్మే ప్రసక్తే లేదని ఆ దేశ ప్రధాని మ్యూట్ బౌరప్ ఎగిడే ఇటీవల స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

# రైడ్స్ సమయంలో రూ.20 లక్షలే ఉన్నయ్.. మా అకౌంట్స్ చూసి ఐటీ అధికారులే షాకయ్యారు

- మొదటి పేజి తరువాయి
అన్నీ క్లియర్ గా ఉండటం చూసి.. ఐటీ అధికారులే షాకయ్యారని తెలిపారు. తనిఖీల్లో డబ్బులు కానీ.. ఆస్తుల పత్రాలు ఏమీ దొరకలేదన్నారు. ఐదేళ్ల నుంచి ఎక్కడా పెట్టుబడులు పెట్టలేదన్నారు దిల్ రాజు. సినీ నిర్మాణంలో ఉన్నప్పుడు అన్నీ క్లీన్ గా అబ్జర్వ్ చేస్తారని చెప్పారు. తమ ఆర్థిక లావాదేవీలన్నీ క్లీన్ గా..క్లియర్ గా ఉన్నాయని తెలిపారు. 2008లో తనపై ఐటీ రైడ్స్ జరిగాయని.. మళ్లీ ఇపుడు జరిగాయని చెప్పారు. కొంత మంది ఇష్టం వచ్చినట్లు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. మా అమ్మ ఆరోగ్యం బాగుంది..ఇవాళ డిశ్చార్జ్ అవుతున్నారని చెప్పారు దిల్ రాజు.

**నాలుగు రోజులు సోదాలు**

తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) చైర్మన్, ప్రొడ్యూసర్ దిల్‌రాజు ఇల్లు, ఆఫీసుల్లో ఐటీ అధికారుల సోదాలు జనవరి 24న శుక్రవారం మధ్యాహ్నంతో ముగిశాయి. గేమ్ ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం, ఢాకు మహారాజ్ సహా భారీ బడ్జెట్ సినిమాల ఆదాయం, ఐటీ చెల్లింపుల్లో అవకతవకలు జరిగాయన్న అనుమానంతో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు.

# అమెజాన్ కు పవన్ కళ్యాణ్ వార్నింగ్.. గిఫ్ట్ కార్డులపై సంచలన కామెంట్స్..

- మొదటి పేజి తరువాయి
ఇచ్చిన అమెజాన్.. గడువు తీరాక కస్టమర్ల గిఫ్ట్ కార్డులు వాడుకునే వీలు లేకుండా డార్మాంట్ అకౌంట్స్ కి కన్వర్ట్ చేసిందని మండిపడ్డారు పవన్.295 మిలియన్ మందికి పైగా ఈ కామర్స్ యూజర్లు ఉన్న ఇండియాలో సుమారు ఒక మిలియన్ కి పైగా యూజర్లు అమెజాన్ గిఫ్ట్ కార్డులు కొన్నారని అన్నారు పవన్. ఆర్బీఐ ప్రీపెయిడ్ పేమెంట్స్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం ప్రకారం.. పీపీఐలు కనీసం ఒక ఏడాది గడువుతో ఉండాలని.. గడువు తీరాక ఇనాక్టివ్ గా ఉన్న అకౌంట్లను కస్టమర్లకు ముందస్తు నోటీసులు ఇచ్చిన తర్వాతనే డీయాక్టివేట్ చేయాలని అన్నారు పవన్.అకౌంట్ డీయాక్టివేట్ చేసాక సదరు సొమ్మును కస్టమర్ అకౌంట్ ట్రాన్స్ఫర్ చేయాలన్న ఆర్బీఐ నిబంధనను గుర్తు చేసిన పవన్.. ఈ కామర్స్ సంస్థలు ఇలాంటి అంశాల్లో పారదర్శకత పాటించాలని అన్నారు. కస్టమర్లను అనవసర నష్టాల నుంచి రక్షించాలని ఈ కామర్స్ సంస్థలను ట్వీట్ ద్వారా కోరారు పవన్ కళ్యాణ్.

# వైసీపీ దివాళా తీయడం ఖాయం.. ఏ2 రాజీనామా చేయడమే దీనికి నిదర్శనం

- మొదటి పేజి తరువాయి
లాంటి ఆర్థిక నేరగాళ్లు రాజకీయాల్లో ఉంటే... వారు ఆర్థిక ఉగ్రవాదులుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. రాజకీయాలను అడ్డం పెట్టుకుని వ్యవ స్థలను నాశనం చేశారని మండిపడ్డారు. ఇలాంటి వాళ్లు రాజకీయాల నుంచి తప్పుకోవాల్సిన అవసరం ఉందన్నారు.చేయాల్సిన తప్పులన్నీ చేసి తప్పించు కుంటానంటే కుదరదని శ్రీనివాస్ అన్నారు. చేసిన తప్పులకు చట్ట పరంగా చర్యలు ఉంటాయని తెలిపారు. చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగత విభేదా లు లేవని, పవన్ కల్యాణ్ తో ఎప్పటి నుంచో పరిచయం ఉందని ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. వైసీపీ అధినేత జగన్ కూడా ఆర్థిక నేరారోపణలు ఉన్న వ్యక్తేనని చెప్పారు. రానున్న రోజుల్లో వైసీపీ దివాళా తీ యడం ఖాయమని...దీనికి నిదర్శనం ఏ2 రాజీనామా చేయడమేనని అన్నారు.

# ఢిల్లీ ఎన్నికలు.. మూడో మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

- మొదటి పేజి తరువాయి
సంకల్ప్ పత్ర-3 పేరుతో మూడో మేనిఫెస్టోను అమిత్ షా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు ఆగిపోవని చెప్పారు. అన్ని హామీలను బీజేపీ నెరవేరుస్తుందని తెలిపారు. అమిత్ షా విడుదల చేసిన మేనిఫెస్టోలో 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ విజన్, కీలక వాగ్దానాలను పొందుపరిచారు. మేనిఫెస్టో అంటే విశ్వతనీయత అని, తాము ఇచ్చినవి ఫేక్ వాగ్దానాలు కావని అమిత్ షా అన్నారు. 1.08 లక్షల మంది ప్రజలు, 62 వేల గ్రూపుల సలహాలు, సూచనలు తీసుకుని ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా మేనిఫెస్టోను రూపొందించామని తెలిపారు. ఢిల్లీ ప్రజలను ఆప్ మభ్యపెట్టే ప్రయత్నంచేస్తోందని అమిత్ షా విమర్శించారు. జల్ బోర్డ్ స్కామ్, డీటీసీ స్కామ్, సీసీటీవీ స్కామ్, మెడికల్ టెస్ట్ స్కామ్, ఎక్సైజ్ స్కామ్ వంటి కుంభకోణాల్లో ఆప్ చిక్కుకుందని అన్నారు. ఢిల్లీకి ఉజ్వల భవిష్యత్తును ఇచ్చే బీజేపీని ఎన్నుకోవాలని ఓటర్లను కోరారు.

# విజయసాయి రాజీనామా చేసి బయటకు వెళ్లినా చట్టం నుంచి తప్పించుకోలేరు

- మొదటి పేజి తరువాయి
విజయసాయి రాజీనామా అంశంపై టీడీపీ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు స్పందించారు. విజయసాయి రాజీనామా చేసి బయటకు వెళ్లినా చట్టం నుంచి తప్పించుకోలేరని అన్నారు. ఆయన హయాంలో విశాఖపట్నం వాసులు పడిన ఇక్కట్లు, వారి విధ్వంసం, వారిపై దాడులను మర్చిపోలేమని పేర్కొన్నారు. ఇక వైసీపీ మునిగిపోయే నావ అని తాను ఎప్పుడో చెప్పానని, ఇప్పుడు అది నిజం అవుతుందని గంటా అన్నారు.

వైసీపీ నేతలు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ విషయంలో ఇప్పటికీ ఇంకా వక్రంగానే మాట్లాడుతున్నారని గుర్తుచేశారు. వారి విధ్వంసం వల్ల పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి రావడానికి భయపడుతున్నారని తెలిపారు. దావోస్‌లో పారిశ్రామివేత్తల్లో నమ్మకం నిలిపి ఏపీ బ్రాండ్‌ను సీఎం చంద్రబాబు వివరించారని గంటా శ్రీనివాసరావు చెప్పారు.

## పెన్ పవర్ అధినేత ఆనంద్ గంట్యాడ రిపోర్టర్ చంటిబాబుకు పరామర్శ

**రిపోర్టర్ చంటిబాబును పెన్ పవర్ యాజమాన్యం అండగా ఉంటుందని భరోసా.**

**పాడేరు, పెన్ పవర్, జనవరి 25.** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నర్సీపట్నం అక్షయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అల్లూరి సీతారామరాజు స్టాఫ్ రిపోర్టర్, గూడెం కొత్తవీధి విలేకరి మాదిరి చంటిబాబును పెన్ పవర్ అధినేత ఆనంద్ గంట్యాడతో పాటు సీనియర్ రిపోర్టర్లు భాస్కర్, సోమరాజు, శివకుమార్ ఆసుపత్రికి వచ్చి పరామర్శించారు. పెన్ పవర్ యజమాన్యం రిపోర్టర్ చంటిబాబుకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో స్టాప్ రిపోర్టర్ చంటిబాబు పెన్ పవర్ అధినేతకు, యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్ట సమయంలో పెన్ పవర్ యాజమాన్యం తమ రిపోర్టర్ల పై చూపే ప్రేమ, సహాయం వెలకట్ట లేనివని, గిరిజన ప్రాంత రిపోర్టర్లను ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్న పెన్ పవర్ అధినేత ఆనంద్ గంట్యాడకు పెన్ పవర్ యాజమాన్యానికి రిపోర్టర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# జిల్లా ఆసుపత్రి లో ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టరు



### డాక్టరుపై చర్యలకు ఆదేశాలు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,అనకాపల్లి, జనవరి 25:** ప్రజలకు వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు విజయ క ృష?న్ హెచ్చరించారు. స్థానిక ఎన్.టి.ఆర్. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టరు విజయ కృష?న్ శనివారం మద్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేసారు. ప్రసూతి వార్డులో చికిత్స నిమిత్తం డబ్బులు వసూలు చేస్తున్నారనే పిర్యాదుతో జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీ చేసి, విచారణ చేపట్టారు. ఆసుపత్రిలో రోగులు, ప్రసూతి వార్డులో బాలింతలతో జిల్లా కలెక్టరు నేరుగా మాట్లాడారు. ఆసుపత్రి సిబ్బందిని విచారించారు. విచారణ అనంతరం గైనిక్ వార్డులో విధులు నిర్వహిస్తూ ఆరోపణలు ఎదుర్కొంటున్న డా. సిహెచ్. శోభాదేవి పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మెడికల్ సూపరింటెండెంటు మరియు ఇంచార్జి డిసిహెచ్ఎస్ ఎస్. శ్రీనివాసరావును జిల్లా కలెక్టరు ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# పటిష్ట ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు కీలకం






**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 25:** దేశ పటిష్ట ప్రజాస్వామ్య నిర్మాణానికి ఓటు హక్కు ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఆర్.సి.యం కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ప్ల కార్డులను ప్రదర్శించి ఓటు హక్కు కాదు మన బాధ్యత కూడా, నిజాయితీగా ఓటు వేయండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి నినాదాలతో విద్యార్థినీ, విద్యార్థులు చైతన్య ర్యాలీ ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్ట ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు అనే ఆయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు పౌరుల బాధ్యతలను గుర్తు చేసి స్ఫూర్తి నింపేందుకు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. జిల్లాలో 7,81,898 మంది ఓటర్లు కలిగియున్నారన్నారు. ఉన్నత విద్య కోసం వేరే ప్రాంతాలకు వెళ్లే యువత ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో ఓటర్ల వినియోగ శాతం 80 నుంచి 82 వరకు నమోదుకాగా ఇంకా పెరగాల్సి బాధ్యత అందరిపై ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యువత ఓటుహక్కు నమోదు తోపాటు ఓటు హక్కు లేని వారికి ఓటర్ గా నమోదు చేయడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యం పరిడవిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం సీనియర్ సిటిజన్ ఓటర్లను సన్మానించారు. 18 ఏళ్లు నిండిన యువతకు ఫోటో ఓటరు గుర్తింపు కార్డు లను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేసారు.

కొత్త ఓటర్లు నమోదులో సమర్ధవంతంగా పనిచేసిన బి ఎల్ ఓ లను ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్విజ్ , వ్యాసరచన, డిబేట్, చిత్రలేఖనం, ఉపన్యాసం వంటి పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా ధ్రువ పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమ లత, కె ఆర్ ఆర్ సి ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మ చంద్రా రెడ్డి, తాసిల్దార్ జే.జయ లక్ష్మీ, ఉప తాసిల్దార్ పీ.కిరీటి, కళాశాల ప్రిన్సిపల్ రామారావు, జే.బి. తిరుమల ఆచార్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచాన్నే మార్చకలిగే శక్తిమంతులు బాలికలు..







- జిల్లాలో బాల్య వివాహాలను నిరోధించాలి
- రక్తహీనతను రూపుమాపేందుకు కృషి
- హెచ్పీవి వేక్సినేషన్ పై సీఎం దృష్టికి తీసుకువెళ్తా..
- రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి...

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 25 :** బాలికల హక్కులను పరిరక్షిస్తూ, వారి అవసరాలను తీర్చగలిగితే సమాజంతో పాటు, ప్రపంచాన్ని మార్చకలిగే శక్తిమంతులు బాలికలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా మహిళలు, బాలికల కొరకు ప్రత్యేకంగా ఒక రోజును కేటాయించడమే సమాజంలో మహిళలకున్న గౌరవాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా సాధికారత సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాయని అన్నారు. అందులో భాగంగా బేటీ బచావో %-% బేటీ పఢావో కార్యక్రమం నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక లయన్స్ కళ్యాణ మండపంలో బేటీ బచావో - బేటీ పఢావో కార్యక్రమం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆడ బిడ్డ అంటే భారం కాదని బలమైన, ధైర్యవంతులైనవారని అన్నారు. ఉజ్వల భవిష్యత్తు కోసం, బాలికల సాధికారత కొరకు ప్రతి ఆడపిల్లను చదివించి, వారిని సంరక్షించాలని అదే బేటీ బచావో %-% బేటీ పఢావో లక్ష్యమని అన్నారు. జిల్లాలో రక్తహీనత ఎక్కువగా ఉందని, దీన్ని నిరోధించేందుకు గ్రుడ్లు, పౌష్టికాహారం కలిగిన బలవర్ధకమైన ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. లింగవివక్ష పట్ల సమాజంలో ఉండే అసమానతలు పూర్తిగా తొలగాలని, ఇందుకు తల్లితండ్రుల నుంచే మార్పురావాలని ఆమె ఆకాంక్షించారు. ప్రతీ ఆడపిల్ల విద్యను అభ్యసించి మంచి రంగాల్లో రాణించాలని, కావున చదువుపై దృష్టి సారించాలని విద్యార్థులకు మంత్రి పిలుపు నిచ్చారు. జిల్లాలో బాల్య వివాహాలు జరుగుతున్నాయని, ఈ విషయంలో తల్లితండ్రుల్లో మార్పు తీసుకురావడం ద్వారా నిరోధించవచ్చని ఆమె ఆశాభావం వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వానికి మహిళలంటే ఎనలేని గౌరవమని, అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నాడు దూరదృష్టితో డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి వారు ఆర్థికంగా ఎదిగేలా చేసారని తెలిపారు. ప్రస్తుతం ప్రతీ మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలని సీఎం ఆకాంక్షిస్తున్నారని, ఆ దిశగా బాలికలు ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తదుపరి జిల్లాలో వన్ స్టాప్ సెంటర్, బాలసదన్ ఏర్పాటుచేసినట్లు చెప్పారు. అలాగే 220 మంది అనాధ పిల్లలకు నెలకు రూ.4వేలు చొప్పున ఆరు మాసాలకు కలిపి రూ.50 లక్షలు వెచ్చించినట్లు చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా 10వేల మంది అనాధ పిల్లలు ఉన్నారని, వారికోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రూ.48 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి వివరించారు. జిల్లాలో ఆడపిల్లలు చదివే ప్రతి వసతి గృహం, పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండాలని ఆదేశాలు జారీచేసామని, లేనిచోట్ల వాటిని ఏర్పాటుచేయనున్నట్లు ఆమె చెప్పారు. లక్ష రూపాయల ఖర్చుతో ప్రతీ అంగన్వాడీ కేంద్రానికి తాగునీరు, మరుగుదొడ్డి ఇతర మౌలిక వసతులు కల్పిస్తున్న సంగతిని మంత్రి గుర్తు చేసారు. బహిరంగ మల విసర్జనకు స్వస్తి పలికి ప్రతీ ఒక్కరూ మరుగు దొడ్లను వినియోగించుకోవాలని, లేని గృహాలను సందర్శించి అంగన్వాడీల ద్వారా తల్లితండ్రులకు అవగాహన కల్పించి, వాటిని ఏర్పాటుచేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని, మోసపూరిత ప్రకటనలను నమ్మి మోసపోవద్దని ఆమె బాలికలకు హితవు పలికారు. సర్వేకల్ కేన్సర్ నుంచి రక్షణ పొందేందుకు హెచ్పీవి వేక్సినేషన్ కార్యక్రమం విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకువెళ్తానని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇప్పటికే రక్తహీనత ఉన్న మహిళలకు ఇంజక్షన్ ద్వారా ఒక గ్రాము రక్తం పెరిగేలా చర్యలు తీసుకున్న సంగతిని ఆమె గుర్తుచేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ల్యాప్ టాప్, అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం ప్రొసీడింగ్సును, రక్తహీనత కలిగిన గర్భిణీలకు, మహిళలకు అమ్మకు అమృత ఆహార కిట్లను ఆమె పంపిణీ చేసారు. రక్తహీనత నివారణ దిశగా అమ్మకు అమృత ఆహారం మరియు బేటీ బచావో %-% బేటీ పఢావో గోడ పత్రికలను కలెక్టర్, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. తదుపరి కిశోరి బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసిన ఆమె అనంతరం ఆవరణలో ఏర్పాటుచేసిన సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమంలో భాగస్వామ్యమై గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేసి, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ తో కలిసి సైకిల్ ఎక్కి తొక్కారు.

ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి మాట్లాడుతూ నేటి సమాజంలో లింగ వివక్ష ఉండరాదని, అమ్మాయిలను బాగా చదివించి, ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించాలని విద్యార్థుల తల్లితండ్రులను కోరారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న సంగతిని ఆమె గుర్తుచేస్తూ, ముఖ్యంగా తల్లితండ్రుల్లో మార్పురావాలని, ఆ మార్పుతోనే ఆడపిల్లలు బాగా చదువుకుని, వారికి నచ్చిన రంగాల్లో విజయం సాధించగలరని ఆమె ఆశాభావం వ్యక్తం చేసారు.

పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ కిశోరి బాలికలకు జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతీ ఒక్క ఆడపిల్ల దీని ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు. ఇందుకు చదువు తప్పనిసరి అని, కావున ప్రతి ఆడపిల్ల బాగా చదువుకోవాలని, విద్యకోసం మొక్కవోని దీక్షతో ముందుకు సాగాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ ఆడపిల్లలంటే చులకన భావం ఉందని, బాల్య వివాహాలు జరిపిస్తున్నారని, వాటిని అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. 18 ఏళ్లు పూర్తికాకుండా వివాహాలు చేసుకోవడం వలన భవిష్యతులో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని గుర్తుచేసారు. బాల్యవివాహాలను విడనాడి చదువును కొనసాగించేలా తల్లితండ్రులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. అలాగే సోషల్ మీడియా పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. హెచ్పీవి వేక్సిన్ వేయడం వలన సర్వేకల్ కేన్సర్ వంటి బారిన పడకుండా ఉంటారని, కావున వాటిని కిశోరి బాలికలకు వేయించాలని ఆయన మంత్రిని కోరారు.

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శక్తిని మరింత పెంపొందించడానికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. మహిళలు లేని సమాజమే లేదని, ప్రస్తుత భారత రాష్ట్రపతి కూడా ఒక మహిళేనని ఆయన గుర్తుచేసారు. ఆత్మవిశ్వాసంతో చదువుకొని అనుకున్నలక్ష్యాలను సాధించిన మహిళామణులు ఎందరో ఉన్నారని, వారందరూ నేటి కిశోరి బాలికలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. వారందరూ విద్యతోనే అనుకున్న లక్ష్యాలను సాధించగలిగారని, అదే స్ఫూర్తితో ప్రతి ఆడపిల్ల విద్యను అభ్యసించి మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఒక గృహిణి, విద్యావేత్త, పారిశ్రామిక వేత్త, రాజకీయ నాయకులు కావాలన్నా చదువే ముఖ్యమని, విద్య ఒక్కటే అన్నింటికీ మూలమని కలెక్టర్ స్పష్టం చేసారు. ఆడపిల్లలు సాధికారిత సాధించాలనే దిశగా గత పదేళ్లుగా బేటీ బచావో %-% బేటీ పఢావో కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంగతిని వివరించారు. ఈ ఏడాది జనవరి 22 నుంచి మార్చి 8వ తేదీ వరకు బేటీ బచావో %-% బేటీ పఢావో కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుందని అన్నారు. జిల్లాలో రక్తహీనత ఎక్కువగా ఉందని, దీని నివారణ కొరకు బలవర్ధకమైన ఆహారాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని చెప్పారు. రక్తహీనత కారణంగా మహిళల్లో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, దానిని నిర్మూలించేందుకు ప్రభుత్వం అందజేస్తున్న ఇంటికే రేషన్ తో పాటు అదనంగా పౌష్టికాహారం కలిగిన కిట్లను అందజేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాల, కళాశాలల్లో అందించే మధ్యాహ్న భోజన పథకంతో పాటు ఆకుకూరలు, గ్రుడ్లు తప్పక తీసుకొని, రక్తహీనతను పారద్రోలేందుకు చేయీ చేయీ కలపాలని కలెక్టర్ అభిలషించారు.

ఈ కార్యక్రమంలో ట్రైకార్ కార్పొరేషన్ సంచాలకులు పువ్వల లావణ్య, కాపు కార్పొరేషన్ సంచాలకులు గండి రామి నాయుడు, కొప్పులవెలమ కార్పొరేషన్ సంచాలకులు గొట్టాపు వెంకట నాయుడు, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు చిన్మయిదేవి, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి టి.కనకదుర్గ, ఐసీడిఎస్ సీడీపీఓలు, సూపర్ వెజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, కిశోరి బాలికలు, తల్లితండ్రులు, ఇతర అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల నుంచి తప్పుకుంటే





- పాప ప్రక్షాళన అయిపోతుందా!
- మీ విధ్వంసాల వల్ల నష్టపోయిన వారికి సమాధానం చెప్పాలి
- విజయసాయిరెడ్డి పై భీమిలి ఎమ్మెల్యే గంటా ఫైర్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జనవరి 25** :రాజకీయాల నుంచి తప్పుకున్నంత మాత్రాన విజయ సాయిరెడ్డి చేసిన పాపాలు ప్రక్షాళన అయినట్టు కాదని, ఆయన సాగించిన విధ్వం సాలతో నష్టపోయిన వారికి సమాధానం చెప్పా లని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు డి మాండ్ చేశారు. శనివారం తన నివాసంలో మీ డియాతో మాట్లాడుతూ కాకినాడ పోర్టు మాదిరి గా దసపల్లా భూములు సహా విశాఖ భూ దందా లపై ఫిర్యాదులు వస్తే సాయిరెడ్డిపై చట్టబద్ధమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో విశాఖ ఇంచార్జ్ గా ఉన్న విజయసా యిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు,వారి కం పెనీల పేరు మీద భీమిలి నియోజకవర్గంలో 2 లక్షల గజాల భూములను కొట్టేశారన్నారు. నర సింహస్వామి కొలువై ఉన్న తర్లువాడ కొండను కుమార్తె విద్యాసంస్థ కోసం హస్తగతం చేసుకో వాలని ప్రయత్నించడం సాయిరెడ్డి భూదాహా నికి పరాకాష్టగా అభివర్ణించారు.శుక్రవారం వస్తే ఎవరి కట్టడాన్ని కూల్చేస్తారో, ఎవరి భూముల్లో పాగా వేస్తారో తెలీక విశాఖ ప్రజలు బిక్కు బిక్కు మంటూ ఉండేవారన్నారు. గీతం కాలేజీ గోడ, భవనాలు, తన అల్లుడు ఫార్మ్ హౌస్, పల్లా శ్రీని వాస్, పీలా గోవింద సత్యన్నారాయణ భవనా లు, సిరిపురంలోని హర్ష వర్ధన్ ప్రసాద్ రెస్టారెంట్ అకారణంగా కూల్చివేశారని తెలిపారు.అధికా రాన్ని అడ్డుపెట్టుకుని దసపల్లా,రేడియంట్, ఎన్.సి.సి.రామానాయుడు స్టూడియో భూము లు, రాడిసన్ రిసార్ట్స్ లలో జోక్యం చేసుకుని, వాటి యజమానులను గుప్పిట్లో పెట్టుకుని లబ్ధి పొందారని ఆరోపించారు.వై.సీ.పీ ఎలాంటి దుస్థి తిలో ఉందో అర్థం చేసుకోవచ్చు జగన్ కు నీడ లాంటి విజయ సాయిరెడ్డి పార్టీకి రాజీనామా చేశారంటే వైసీపీ ఎలాంటి దుస్థితిలో ఉందో అ ర్థం చేసుకోవచ్చని గంటా శ్రీనివాసరావు చెప్పా రు. మాజీ మంత్రులు మోపిదేవి వెంకటరమణ, బాలినేని శ్రీనివాసరెడ్డి, అవంతి శ్రీనివాస్ లాంటి అనేకమంది వైసీపీని వదిలి బయటకు వస్తున్నా రని, తొందర్లో ఇంకా అనేకమంది రాజీనామాలు చేయబోతున్నారని తెలిపారు. 151 ఎమ్మెల్యే, 22 ఎంపీ సీట్లు గెలుచుకున్న వైసీపీ అధం పాతా ళానికి పడిపోవడానికి కర్త, కర్మ, క్రియ జగన్మోహా న్ రెడ్డేనన్నారు. చంద్రబాబు కుటుంబంతో విభే దాలు లేవని, పవన్ కల్యాణ్ తో చిరకాల స్నే హం ఉందని ట్వీట్ లో పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు.వై.సీ.పీ.లో జగన్ ఒక్కరే మిగులు తారు తాను ముందు నుంచి చెబుతున్నట్టు వైసీపీ మునిగిపోయిన నావ అని, అందులో చివరికి జగన్మోహన్ రెడ్డి ఒక్కరే మిగులుతారని చెప్పారు. ఆంధ్రుల గుండె చప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కోసం మాట్లాడడానికి కా ర్మికులకు ఎయిర్ పోర్టులో కేవలం 2 నిము షాల సమయం ఇచ్చిన జగన్ కు స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడే హక్కు లేదన్నారు. వైసీపీ హయంలో అట్టడుగుకు వెళ్లిపోయిన ఏపీ బ్రాండ్ ఇమేజ్ ను దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా ప్రపంచానికి తెలియజెప్పడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సక్సెస్ అయ్యారన్నారు. అయిదేళ్ల పాలనలో కుంటి సాకులు చెప్పి దావోస్ కు వెళ్లని వైసీపీ నాయ కులు అభివృద్ధి పరంగా కూడా విఫలమయ్యార ని, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వచ్చే ప్రయ త్నం చేస్తున్న చంద్రబాబుపై విమర్శలు మాను కోవాలని హితవు పలికారు. ఐటీ హబ్ గా చేసే క్రమంలో టీసీఎస్, గూగుల్, హెచ్.సి.ఎల్. వంటి సంస్థలను విశాఖకు తీసుకువచ్చిన ఘనత లోకేష్ కు దక్కుతుందన్నారు.అవి అభిమానం తో అన్న మాటలే పుట్టినరోజు సందర్భంగా జరి గిన సభలో లోకేష్ ను ప్రధానిగా చూడాలని తన కుమారుడు రవితేజ అన్న విషయం సామా జిక మాధ్యమాల ద్వారానే తెలుసుకు న్నానని, అది లోకేష్ పై ఆయనకు ఉన్న అభిమానంతో వ్యక్త పరిచిన వ్యక్తిగత అభిప్రాయం అయ్యుం టుందని అన్నారు. జనసే న భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, కూటమి నాయకులు గాడు అప్పలనాయుడు, మొల్లి లక్ష్మణరావు, కె.దా దరరావు, త్రినాథ్, యర్ర రాజు తదిత రులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీకిగాజుగ్లాస్ గుర్తు

- కేంద్రఎన్నికలసంఘంగుర్తింపు,
- విశాఖ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లి సీతారాం.



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 25:-** అల్లూరి జిల్లా, విశాఖ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లి సీతారాం. శనివారం మీడియా మిత్రులతో మాట్లాడుతూ, జనసేనకు కేంద్ర ఎన్నికల సంఘం గుడ్ న్యూస్ చెప్పింది అన్నారు. జనసేన పార్టీకి ఈసీ గుర్తింపు లభించింది. దీంతో గాజు గ్లాసు గుర్తును ఈసీ రిజర్వ్ చేసిందన్నారు. ఈ మేరకు జనసేన మా ప్రియతమ అధినేత పవన్ కల్యాణ్ కు కేంద్ర ఎన్నికల సంఘం లేఖ రాసింది. దీంతో ఈసీ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితాలో జనసేనకు చోటు దక్కిందన్నారు. ఇప్పటి వరకూ రిజిస్టర్డ్ పార్టీగానే జనసేనకు గుర్తింపు ఉంది. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు రిజిస్టర్డ్ పార్టీ హోదాలోనే జనసేన పోటీ చేసింది.జనసేన అభ్యర్థన మేరకు ఎన్నికల సమయంలో గాజు గ్లాసు గుర్తును ఈసీ కేటాయించిన విషయం తెలిసిందే. జనసేన పోటీ చేసిన నియోజకవర్గాల్లో మాత్రమే గాజు గ్లాస్ సింబల్ జనసేనకు కేటాయించారు, మిగిలిన నియోజకవర్గాల్లో ఫ్రీ సింబల్ జాబితాలో పెట్టిన విషయం తెలిందే. అయితే తాజాగా జనసేనకు ఈసీ గుర్తింపు రావడంతో ఇకపై గాజు గ్లాస్ గుర్తును ఆ పార్టీకి మాత్రమే కేటాయించనున్నారన్నారు. జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో చేర్చి, జనసేనకు గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసింది. సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సాధించింది. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో, 2 లోక్ సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ క్రమంలో జనసేన గుర్తింపు పార్టీగా నిలిచి, గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసుకొంది అన్నారు.సమాజంలో మార్పు తీసుకురావాలనే ఆశయంతో మార్చి 14, 2014న జనసేన పార్టీ స్థాపించిన పవన్ కల్యాణ్ సంకల్పం, దశాబ్ద కాల అలుపెరగని పోరాటం, లక్షలాది మంది జనసైనికుల శ్రమకు ఫలితంగా, 100 శాతం స్ట్రైక్ రేట్ తో చారిత్రక విజయంతో రాజకీయ చరిత్రలో పెను సంచలనం సృష్టించిన జనసేన పార్టీ, నేడు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీగా నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన శుభ సందర్భంలో, ప్రతీ జనసైనికుడికి, వీరమహిళకు, నాయకులకు హృదయపూర్వక అభినందనలు" తెలియజేశారు.

## దుడ్డుఖల్లు రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు డి ఏం ఎండ్ హెచ్ ఓ అకస్మిక తనిఖీ.






**గుమ్మలక్ష్మీపురం 25, పెన్ పవర్ :**గుమ్మలక్ష్మీపురం మండలం, దుడ్డుఖల్లు, రేగిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, పార్వతీపురం మన్యం జిల్లా డి ఏం ఎండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రభాకర్ రావు మరియు ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్ కుమార్ శనివారం పర్యటించారు.

ఈ సందర్భంగా హాస్పటల్లో ఉన్న రోగులను వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదని అడితెలుసుకున్నారు, అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న లెప్రసీ సర్వే, ఎన్ సి డి 3.0 సర్వే, ఎం. సి.హెచ్, ఏ.ఎన్.సి, పి ఎన్.సి సర్వేల కోసం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

అదేవిదంగా అంగన్వాడి పిల్లలు గూర్చి, స్కూల్ విద్యార్థుల ఎనీమియా గురించి అడిగారు. అనంతరం సంబంధిత రికార్డుల పరిశీలించి చింతలపాడు గ్రామాన్ని సందర్శించారు లెప్రసీ సర్వే పై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, దుడ్డుఖల్లు మరియు రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ లో సమస్యల వెల్లువ.





- ప్రజాదర్బార్ లో విన్నవించుకున్నా సమస్యలన్నీ పరిశీలించి పరిష్కరిస్తాం.
- జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్.

**పాడేరు, పెన్ పవర్ జనవరి 25.**అల్లూరి జిల్లా పాడేరు కిడారి క్యాంప్ కార్యాలయంలో వివిధ సమస్యలపై ప్రజలు జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు వినతి పత్రాలు అందజేశారు వివిధ సమస్యలపై 73 వినతులు స్వీకరించడం జరిగింది.ముఖ్యంగా చెట్టి ముత్యాలమ్మ గడ్డికొలని పాడేరు చెందిన అమే వితంతు పింఛను ఇప్పించాలని కోరుతూ అలానే గుడివాడ గ్రామానికి చెందిన సింహాచాలం సాగుబడి భూమి పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించాలని అదే విధంగా పలు మండలాల నుంచి ఎన్టీఆర్ హౌసింగ్ బిల్లులు, కొత్తగా హౌసింగ్ గ్రాంట్ చెయ్యాలని.బురదమామిడి,అలమగుండం,లబ్బారి, పెదబయలు,కప్పాడ తదితర గ్రామాల నుంచి మంచినీటి మరియు సిసి రోడ్ లు బీటీ రోడ్స్ మంజూరు చేయాలని కోరుతూ అధిక సంఖ్యలో వినతులు జిసిసి చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కు అందజేశారు వినతులు స్వీకరిస్తూ వెంటవెంటనే సంబంధిత (హౌసింగ్ ఏఈ. టీ డబ్ల్యూ. ఈఈ.డిఈ.ఎంపిడిఓ) తదితర అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిసిసి చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశించారు అనంతరం కిడారి శ్రావణ్ కుమార్ ప్రజలకు న్యాయం జరిగే విధంగా గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని దసలవారీగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలియజేశాను.

ఈ సందర్భంగా బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి,మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, సర్పంచ్ సాషీభూషన్, మన్మదరావు,నారంజి ప్రసాద్, లైకోన్, సాయిరాం , మండ్యగురు స్వామి, కూడా భూషణం,రాంబాబు,త్రినాద్, సూర్యకాంతం, మహేశ్వరీ, కామేష్, తిరుపతి అధిక సంఖ్యలో ప్రజలు కలిశారు.





## లాడ గ్రామం లో ఘనంగా 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం.





**గుమ్మలక్ష్మీపురం జనవరి 25, పెన్ పవర్.**గుమ్మలక్ష్మీరం మండల పరిధిలో గల, బీరుపాడు పంచాయితీ లాడ గ్రామం లో శనివారం తెలుగుదేశం పార్టీ బూత్ ఇంచార్జ్, తిమ్మక. ధర్మారావు మరియు స్కూల్ హెడ్ మాస్టర్ :-కె.కులపతి, మాస్టర్,:-ఆర్.సింహాచలం, బీ ఎల్ ఓ.(ఏం.ఎస్. పి ) సమక్షం లో 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం లాడ బూత్ 52:లో ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా ఓటర్లతో ఓటరు అవగాహనా ర్యాలీ నిర్వహించి ముగ్గులు పోటీలు, పెట్టి, ఫ్రైజ్ లు ఇవ్వటం జరిగింది. అదే విదంగా ఓటర్లలో వృద్దులు లను గుర్తించి, తిమ్మక. టికిమమ్మను సన్మానిచ్చారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు, గ్రామకార్యకర్తలు :- టి. నీలకంఠం, కె. రామ్ జి, ఓటర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీహెచ్ లో వెల్నెస్ క్లినిక్ సెంటర్ ను ప్రారంభం







దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 25 :**కేజీహెచ్ లో గైనిక్ వార్డ్ వద్ద వెల్నెస్ క్లినిక్ సెంట ర్ ను వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రా రంభించారు. ఈ సందర్భంగా జబ్బులు లేని ఆరోగ్యకరమైన జీవనానికి పాటించాల్సిన పరి శుభ్రత, అలవాట్లపై అదేవిధంగా క్యాన్సర్ నివా రణ జీవనశైలి వంటి పలు సూచనలు సలహా లు , క్లినిక్ విభాగానికి సంబంధించిన అంశాలతో వెల్ నెస్ సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి మెడికల్ కళాశాల వున్న చోట ఏర్పాటు చేసిన వెల్ నెస్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని, గైని క్, మెడిసిన్ పీడియాట్రిక్, న్యూట్రిసియన్ వంటి వాటిపై అవగాహన కల్పించడం తోపాటు మా నసిక శారీరక పట్టుత్వం పై అవగాహన కల్పిం చడానికి, పలు టెస్టు చేయడానికి సెంటర్ ఏ ర్పాటు చేశారని తెలిపారు. ఈ సామా జిక వైద్య విభాగంలో బుధవారం, సోమవారం అందుబా టులో ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ డాక్టర్ పి. శివా నంద , ప్రిన్సిపాల్ బుచ్చిరాజు గారు, డిప్యూటీ సూపర్డెంట్లు రాధాకృష్ణ, డాక్టర్ వాసవిలత , డాక్ట ర్ సంధ్య వివిధ విభాగాల అధిపతులు, డాక్టర్లు, కేజీహెచ్ నర్సింగ్ సిబ్బంది, స్థానిక కార్పొరేట్, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధుడికి(ఓటరుకు) సత్కారం




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 25 :**ఎన్నికల ప్రక్రియలో అత్యధికంగా 16 సార్లు ఓటు హక్కును వినియోగించుకొని, ఒక అధి కారిగా చురుగ్గా వ్యవహరించి అందరిలో స్ఫూర్తి నింపిన విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ సీఎస్ రావు ను 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భం గా ఏయూ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సత్కరిస్తున్న జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్

## జిసిసి చైర్మన్ దృష్టికి దోడిపుట్టు పంచాయతీ సమస్యలు

టిడిపి మండల నాయకుడు కిల్లో లైకొన్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 25.**ఆంధ్ర రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ దృష్టికి దొడిపుట్టు పంచాయతీ పరిధిలో గల గ్రామాల సమస్యలపై పాడేరులో జరిగిన ప్రజా దర్బార్ లో వినతి పత్రం ఇచ్చినట్లు టిడిపి నాయకుడు కిల్లో లైకోన్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ... దోడిపుట్టు పంచాయితీ పరిధిలో గల చిన్నసిందిపుట్టు, దోడిపుట్టు, గత్తరముండ, పెదసిందిపుట్టు, బీడీచంప, తలబిరడా గ్రామాలలో సీసీ రోడ్డు, మంచినీటి, డ్రైనేజి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర జిసిసి చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ దృష్టికి ప్రజాధర్బ్ లో వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. వినతి పత్రాన్ని స్వీకరించిన జిసిసి చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో గ్రామాల అభివృద్ధి జరగలేదని, కూటమి ప్రభుత్వ హాయంలో గ్రామాల అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీలో నూతంగా ఎన్నికైన పెసా కమిటీ ఉపాధ్యక్షులు పూజారి త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## హీరో శ్రీకాంతికి ఘణ స్వాగతం పలికిన బిజేపి నాయకులు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 25.** :ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్ కి విశాఖ విమానా శ్రయంలో ఘణ స్వాగతం పలికిన గాజువాక బిజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్ యాదవ్ మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు నాగేశ్వరరా వు రాజశేఖర్ తదితరులు. ఈ సందరరేగా నర సింగరావు మాట్లాడుతూ హీరో శ్రీకాంత్ రెండు రోజుల విశాఖ పర్యటన నిమిత్తం వచ్చినట్లు తెలిపారు. విశాఖలో జరుగుతున్న ఎబివిపి రాష్ట్ర సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొంటార ని తెలిపారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేని కు గుర్తింపు ఏది!!









- స్వాతంత్ర్య సమరయోధుడు కుటుంబానికి ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలి.
- తెల్ల దొరలపై ఆదివాసి పొలికేక మాగ క్రిసేని
- ముఠాదారులకు వ్యతిరేకంగా గళం విప్పిన గిరిజన పోరాట యోధుడు.
- స్వతంత్ర పోరాటంలో పలు మార్లు జైలుకెళ్ళి వచ్చిన ఉద్యమకారుడు.
- బ్రిటిషర్ల చేతులు నరికిన కేసులో జైలు జీవితం గడిపి నిర్దోషిగా కోర్టు తీర్పును పొందిన మాగ క్రిసేని.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 25.**బ్రిటిష్ ప్రభుత్వం కొనసాగిస్తున్న బానిసత్వాన్ని, ముఠా దార్ల పెతనానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమం కొనసాగించిన అనేకమంది ఆదివాసి పోరాట యోధుల్లో మాగ క్రిసేని ఒకరు. స్వాతంత్ర్య పోరాటంలో బిర్సాముండా, కొమురం భీం, గాం టం దొర్ర, గాం మల్లు దొర, వీరన్న పడాల్, మర్రి కామయ్య వంటి స్వాతంత్ర్య సమరయోధులు ఎంతోమంది గిరిజన నాయకులు స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములయ్యారు. దశబ్దకాలం పాటు ఆంగ్లేయులపై పోరాటం చేసిన ఆదివాసి స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేని బ్రిటిషర్ల దురాగతలపై, ముఠాదారి వ్యవస్థ పై తిరగబడ్డారు. తను బ్రిటిషర్లపై తిరుగుబాటు చేసిన వాటికి గుర్తింపుకు ప్రతిగా భారతదేశానికి స్వాతంత్ర్యము సిద్ధించి 25 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంలో మాగ క్రిసేని పేరిట ప్రభుత్వం శిలాఫలకాని ఏర్పాటు చేసింది. అవీ ప్రస్తుత అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ కార్యాలయ ఏర్పాటు చేయబడింది. స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేని వారసులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్రిటిషర్ల చే ఏర్పాటు చేయబడి గిరిజనులను ఇబ్బందులకు గురి చేస్తున్న ముఠాదారి వ్యవస్థపై మాగ క్రిసేని తిరుగుబాటుకు శ్రీకారం చుట్టి, గిరిజనులకు చైతన్య పరుస్తూ ఆంగ్లేయులు, ముఠాదారులకు సుంకం, శిస్తులు కట్టొద్దని, ఆంగ్లేయులకు తొత్తులుగా వ్యవహరిస్తున్న ముఠాదారుల ఆటలు సాగనీయకుండా తిరుగుబాటు చేశారు. 1930 -40 ప్రాంతంలో దశాబ్దాల కాలం పాటు బ్రిటిషర్లపై పోరాటం చేసి పలుమార్లు అరెస్ట్ అయ్యి జైలుకెళ్లి వచ్చారు. బ్రిటిషర్లపై పోరాటంలో స్థానికుల సహాయంతో అజ్ఞాతంలో ఉంటూ, కొండలో గుహలో తల దాచుకుంటూ, అడవుల్లో ప్రత్యేక స్థావరాలు ఏర్పాటు చేసుకుని బ్రిటీషర్లపై పోరాటం కొనసాగించారు. బ్రిటీషర్లపై పోరాడుతూ ప్రస్తుత ముంచంగిపుట్టు మండలంలో గల వల్లాయిబీరు గ్రామంలో అప్పట్లో తలదాచుకున్న మగా క్రిసేని కు పదిమంది బ్రిటిష్ సైనికులు పట్టుకునే క్రమంలో తన చేతిలో ఉన్న గొడ్డలితో పోలీసులు చేతిలో నరికి తప్పించుకుని పరారయ్యాడు. బ్రిటిష్ ప్రభుత్వం కుయుక్తులు పన్ని పోలీసుల చేతికి గొడ్డలితో నరికాడని కేసు నమోదు చేశారు. ఈ కేసు విషయమై మగా క్రిసేని కోర్టులో హాజరై నిర్దోషిగా తీర్పు పొంది ఉన్నారు. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల తన పేరిట ఉన్న శిలాఫలకమే మగా స్వాతంత్ర్య పోరాటానికి నిదర్శనం. అయితే స్వాతంత్ర్య సమరయోధుని కుటుంబానికి ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమని కుటుంబ సభ్యులు ఆవేదన. మాగ క్రిసేని కు ఇద్దరు కుమారులలో బుద్ధ కిరసాని, శ్యాంసుందర్ కిరసాని అనువారు. వీరి యొక్క వారసులు కిరసాని జీనబందు, కిరసానీ రామదాసు, కిరసాని లైకోన్, కిరసాని పద్మనాభం మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలుగా తమలను ప్రభుత్వం గుర్తించాలని, తమ తాతగారైన మాగ క్రిసేని స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీషర్లతో పోరాడి పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చారని, బ్రిటిషర్లు తమ కుటుంబాన్ని వేధించారని, అయినప్పటికీ గిరిజన ప్రాంతంలో అణచివేతకు గురైన ఆదివాసుల పక్షాన పోరాడాన్నారు . స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేని వారసులుగా ముంచంగిపుట్టు మండలం, జోలపుట్టు పంచాయితీ, లబ్బూరు గ్రామంలో స్థిర నివాసం ఉంటున్నామన్నారు. స్వాతంత్ర్యం అనంతరం మాగ క్రిసేని వృదాప్యంలో లబ్బూరు గ్రామంలో మరణించినట్లు వారు తెలిపారు. ఆయన వారసులకు ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలుగా గుర్తించాలని ఆదివాసి ప్రజానికం కోరుకుంటున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను స్మరించుకుందాం.

## సమర్ధవంతమైన అధికారులుగా అవార్డుగ్రహీత లు





### జిల్లా ఎస్పీ మరియు బెటాలియన్ కమాండెంట్

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 25** :సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో ప్రతిభ కనబ ర్చినందుకు 'బెస్ట్ ఎలక్ట్రోలర్ ప్రాక్టీసెస్ అవార్డు' అందుకున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మరియు బెటాలియన్ కమాండెంట్%ష% మాలిక గార్గ్, ఐపిఎస్ గార్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్ చేతుల మీదుగా తుమ్మలపల్లి కళా క్షేత్రంలో అవార్డుల ప్రధానం సార్వత్రిక ఎన్ని కలను సమర్ధవంతంగా నిర్వహించినందుకు గాను రాష్ట్ర ఎన్నికల కమీషనరు 'బెస్ట్ ఎలక్ట్రోల ర్ ప్రాక్టీసెస్ - 2024' అవార్డులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ గారు మరియు ఎపిఎ స్పీ 5వ బెటాలియన్ కమాండెంట్ మాలిక గార్గ్, ఐపిఎస్ గార్లకు జాతీయ ఓటర్ల దినోత్సవం సందరరేగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్య దర్శి కే.విజయానంద్, ఐఎఎస్ గారి చేతుల మీదుగా జనవరి 25న విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో అందుకున్నారు.ప్రస్తుతం విజయన గరం జిల్లా ఎస్పీగా పని చేస్తున్న వకుల్ జిందల్ 2024 సం.లో జరిగిన సార్వత్రిక ఎన్నికల నిర్వ హణ సమయంలో బాపట్ల జిల్లా ఎస్పీగా సమ ర్ధవంతంగా విధులు నిర్వహించి, ఎన్నికల్లో ఎ టువంటి హింసాత్మక సంఘటనలు జరగకుం డా బాధ్యతలు నిర్వహించారు.ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను ప్రత్యేకంగా 'సమర్ధ' అనే మొబైల్ యాప్ ను ప్రత్యేకంగా రూ పొందించి, ఎన్నికల నిబంధనలు సక్రమంగా అ మలయ్యే విధంగాను, ఎనోర్స్మెంటు కేసులు నమోదు చేసి, రాష్ట్ర స్థాయిలో అప్పటి ఎన్నికల కమీషనరు నుండి ప్రశంసలు పొందారు.అదే విధంగా ప్రస్తుతం విజయనగరం ఎపిఎస్పీ 5వ బెటాలియన్ కమాండెంట్గా పని చేస్తున్న మాలిక గార్గ్ పల్నాడు జిల్లాలో ఎన్నికలను సమర్ధవం తంగా, ఎటువంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా నిర్వహించారు.సార్వత్రిక ఎన్నికల నిర్వహణ సమయంలో పల్నాడు జిల్లాలో హిం సాత్మక సంఘటనలు చోటు చేసుకోవడంతో అర్ధంతరంగా అప్పటి ఎస్పీని ఎన్నికల కమీష నరు బదిలీ చేయడంతో, పల్నాడు జిల్లాలో ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. కొద్ది రోజుల్లోనే జిల్లాలో అన్ని పోలీసు స్టేషనులను సందర్శించి, ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు కఠిన చర్యలు చేపట్టి, ఎన్నికలు ప్రశాంతయుత వాతావరణంలో ముగిసే విధంగా సమర్ధవంతం గా పని చేసి, ప్రజలు, అధికారుల మన్ననలు పొందారు.సార్వత్రిక ఎన్నికలు 2024లో సమర్ధ వంతంగా విధులు నిర్వహించిన అధికారులను రాష్ట్ర ఎన్నికల ముఖ్య కార్యనిర్వహణాధికారి వివేక్ యాదవ్, ఐఎఎస్ గారు ఎంపిక చేసి, వారి సేవలను కొనియాడుతూ జాతీయ ఓటర్ల ది నోత్సవం సందరరేగా విజయవాడ తమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో 'బెస్ట్ ఎలక్ట్రోలర్ ప్రాక్టీసెస్ 2024' గా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్, కమాండెంట్ మాలిక గార్గ్, ఐపిఎస్ లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి కే.విజయానంద్, ఐ.ఎ.ఎస్ అవార్డులను ప్రధానం చేసారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధి కారి వివేక్ యాదవ్, ఐఎఎస్, రాష్ట్ర ఎన్నికల మాజీ ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ రమేష్, అవా ర్డుకు ఎంపికైన పలువురు ఐఎఎస్ మరియు ఐపిఎస్ అధికారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన.





- ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా ప్రాముఖ్యత.
- 20.వేల మంది పివిటీజిల ఓటర్లుగా నమోదు.
- జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ.

**పాడేరు,పెన్ పవర్ జనవరి 25.** అల్లూరి జిల్లా పాడేరు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యత విలువలపై పౌరులకు అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు 15.వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం ఓటు హక్కుపై అవగాహనా ర్యాలీని నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 18.ఏళ్ళు నిండిన ప్రతి పౌరుడు ఓటురుగా నమోదు చేసుకోవాలని సూచించారు. గత ఎన్నికలలో 70.శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు.ఐటిడిఏ పి.ఓ. వి. అభిషేక్ మాట్లాడుతూ ప్రజా స్వామ్యానికి పునాది ఓటు హక్కని చెప్పారు.

15.సంత్సరాల కృషికి ఫలితం 2024.ఎన్నికలలో ఓటు వినియోగం కనపడిందన్నారు. 20.వేల మంది పివిటిజిలను ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందన్నారు.మారుమూల గ్రామాలైన గిన్నెలకోట,ఇంజరి, జామిగుడ గ్రామాలలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు. ఎక్కువ మందిని ఓటరుగా నమోదు చేయడానికి చర్యలు చేపట్టామన్నారు.వచ్చే సంక్రాంతిలాగా జాతీయ ఓటరు దినోత్సవాన్ని సంవత్సరాన్ని జరుపుకుంటున్నామన్నారు. మృతి చెందిన ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డి.ఆర్.ఓ. కె.పద్మలత,జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు,డిగ్రీ కళాశాల లెక్చరర్ గౌరీ శంకర్ పాడేరు తాహశీల్దార్ వంజంగి త్రినాధరావు నాయుడు, కలెక్టరేట్ సూపరిండెంట్ తిరుమల రావు,రెవెన్యూ సిబ్బంది పలువు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## నేడు నాతవరంలో ఘనంగా వెలగా వెంకటకృషారావు జన్మదిన వేడుకలు....





**నాతవరం పెన్ పవర్ (జనవరి 25)**: టిడిపి యువ నేత, పారిశ్రామికవేత్త వెలగ వెంకట క ృషారావు జన్మదిన వేడుకలు ఆదివారం ఉదయం 9 గంటలకు నాతవరంలో గల వర్తక సంఘం కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారి అభిమానులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు టిడిపి రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ హాజరుకానున్నారని తెలియజేశారు. వెలగ వెంకటకృషారావు జన్మదినాన్ని పురస్కరించుకొని సుమారు 100 నిరుపేదలకు దుప్పట్లు, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు విజయ్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని వారి అభిమానులు తెలియజేశారు.

## 06 కేజీల గంజాయిని సీజ్ చేసిన రైల్వే పోలీస్



**విశాఖ క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 25 :**
విశాఖపట్నం: ఎనోార్స్మెంట్ వర్క్ లో బాగము గా, విశాఖపట్నం డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ పి రామచందర్ రావు సూచ నలు ప్రకారం విశాఖపట్నం జి ఆర్ పి ఇన్స్పె క్టర్ సి హెచ్ ధనంజయనాయుడు ఆద్వర్యం లో సబ్-ఇన్స్పెక్టర్ కె శాంతారామ్ మరియు ఆర్.పి. ఎఫ్/ఎ.ఎస్.ఐ.ఎస్ చిట్టిబాబు వారి సిబ్బంది తో కలిసి విశాఖపట్నం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం లలో ముమ్మర తనికీలు చేస్తుండగా ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కు చెందిన ఏ.1. షేక్ సాహుల్ మరియు ఏ.2. మోట నవీన్ లను విశాఖపట్నం రైల్వే స్టేషన్ మీదుగా ఒంగో లు, ప్రకాశం జిల్లాకు గంజాయిని అక్రమముగా రవాణా చేయుచుండగా వారిని అదుపులోకి తీసుకొని, వారి నుండి %=ం%.30,000/- విలువ గల 06 కేజీల గంజాయిని సీజ్ చేసి, వారిని సబ్-ఇన్స్పెక్టర్ కె శాంతా రాం కు అందచేసినారు. సబ్-ఇన్స్పెక్టర్ కె శాం తారాం వారిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు లో హాజరు పరచినట్లు అలాగే సదరు మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ముఠాలను వెలికితీ యడంలో విశాఖపట్నం గవర్నమెంట్ రైల్వే పోలీస్ మరియు ఆర్పీఫ్ ఫోర్స్ వారు ప్రత్యేక టీం ల సహాయంతో నిఘా వర్గాలను ఏర్పా టు చేసి, విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి మరియు సింహాచలం రైల్వే స్టేషన్ పరిధిలో తనిఖీలు ముమ్మరముగా చేస్తున్నట్లు తెలియ జేశారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైన ది







- ఓటు ప్రాముఖ్యతను ప్రతీ ఓటరు గుర్తించాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జనవరి 25 :** ఓటు ప్రాముఖ్యతను ప్రతీ ఓటరు గుర్తించాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొ న్నారు. శుక్రవారం ఉదయం ఆంధ్ర యూనివ ర్సిటీ వై వి ఎస్ మూర్తి ఆడిటోరియం లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆంధ్ర విశ్వ విద్యాలయం రెక్టర్ ప్రొఫెసర్ ఎన్ కిషోర్ బాబు తో కలిసి జ్యో తి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లా డుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. స్వాతం త్ర్యం వచ్చిన వెంటనే మనకి ఓటు హక్కు వచ్చిందన్నారు. ప్రతి పౌరుడు ఓటర్ గా నమో దవ్వడంతో పాటు తమ చుట్టు ప్రక్కల వారిని కుడా ఓటర్ గా నమోదు చేసుకొనేలా భాధ్యత వహించి దేశానికి మంచి భవిష్యత్ ఉండేలా సేవ చేయాలన్నారు. పౌరులకు ఉండే ఓటు అనే ఆయుధం ద్వారా సుపరిపాలనను అందించే మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఉం దని, దీనిని సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సంద ర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం రెక్టర్ ప్రొఫెసర్ ఎన్ కిషోర్ బాబు 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ బూత్ లెవల్ ఆఫీసర్ వద్ద కానీ, ఎన్నికల సంఘం మొబైల్ యాప్ లో గానీ ఓటు నమోదు గావించాలన్నారు. భారత ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా 21 ఏళ్ల నుంచి 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడం జరగిందన్నారు. ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని యువత పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకొని, ఓటు హక్కు పొందాలని సూచించారు. ప్రతీ ఒక్కరు దేశ అభివృద్ధి కోసం విధిగా ఓటు హక్కు వినియోగించుకొని అభి వృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ సంద ర్భంగా కార్యక్రమానికి హాజరైన ప్రతీ ఒక్కరి తో ప్రొఫెసర్ కిషోర్ బాబు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నూతనంగా ఓటు హక్కు కలిగిన యువతీ, యువకులకు ఓటరు కార్డులు అంద జేశారు. విధినిర్వహణలో ఉత్తమ సేవలు కనబ రచిన బి.ఎల్. ఓ లకు, ప్రతి ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న వయో వృద్ధు లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థు లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ముందుగా వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఓట ర్లు, అధికార్లు సిఎంఆర్ సెంట్రల్ నుండి వై వి ఎస్ మూర్తి ఆడిటోరియం వరకు ఓటరు నమో దు అవగాహన ర్యాలీ నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భవాని శంకర్, ఆర్డీ ఓ కే సంగీత్ మధుర్, ఎస్డీసీ లు ఎస్ మధుసూ దన్ బాబు, జె సీతారామారావు, రెవెన్యూ అధి కారులు, సచివాలయ సిబ్బంది, వివిధ కళాశాల విద్యార్ధిని, విద్యార్థులు, ఓటర్లు పాల్గొన్నారు.

# ఘనంగా 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు










**ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది**

**18 సంవత్సరాల నుండి యువతీ యువకులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి**

**జాతీయ ఓటర్ల దినోత్సవం అవగాహనా భారీ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, అనకాపల్లి, జనవరి 25:** 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించు కొని శనివారం అనకాపల్లి పట్టణం ఎన్టిఆర్ స్టేడియం నుండి గుండాల కూడలి ఎస్.ఆర్. శంకరణ్ సమావేశ మందిరం వరకు తప్పిట గుళ్ళు, గిరిజన నృత్యం దింసా, కోలాటం తో సాగిన భారీ ర్యాలీ ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్
వీరితో పాటు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, డి.ఆర్.ఓ. ఎట్క .సూర్యనారాయణ రావు, అనకాపల్లి ఆర్.డి.ఓ. షేక్ ఆయిషా, అనకాపల్లి జి వి ఎం సి జోనల్ కమిషనర్, అనకాపల్లి తహసిల్దార్ బి విజయ కుమార్, యువ ఓటర్లు, పెద్ద ఎత్తున సంయుక్త పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.
అనంతరం అనకాపల్లి స్థానిక గుండాల కూడలి ఎస్ ఆర్.శంకరణ్ సమావేశ మందిరం లో ముందుగా ముఖ్య అతిథి డి.ఎస్.ఎన్.ఎల్.యూనివర్సిటీ ఉప కులపతి సూర్య ప్రకాష్ రావు, జాయింట్ కలెక్టర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి "జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశం లో జిల్లా అధికారులు, యువ ఓటర్లు సీనియర్ సిటిజన్లు, పి డబ్ల్యూ డి ఓటర్లు, విద్యార్థులు, సిబ్బందితో డి ఆర్ ఓ వై. సత్యనారాయణ రావు ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, 18 సంవత్సరాల నుండి యువతీ యువకులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు.



ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు హక్కు కు ఉన్న విలువ ను ఓటర్లు తెలుసుకొని వారి అమూల్య మైన ఓటు హక్కు ను వినియోగించుకోవాలన్నరు , ఓటు ప్రాధాన్యత గురించి ప్రతి ఒక్కరికి తెలియజే యాల్సిన అవసరం ఉందని, ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఓటుహక్కుపై అవగాహన కల్పించాలని, ఓటు హక్కు ద్వారా సమర్థ వంతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. 2011 సం. లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ సంవత్సరం 15 వజాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు, ఓటరు నమోదు కార్యక్రమం ప్రతి సంవత్సరం జనవరి 1, ఏప్రిల్, 1, జూలై, 1, అక్టోబరు 1న జరుగుతుందని చెప్పారు. ఓటరు నమోదు కార్యక్రమం బి.ఎల్.ఓ.ల ద్వారా కానీ సంబంధిత తహశీల్దారు కార్యాలయం లో గానీ, స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు ద్వారా గానీ, డైరెక్ట్ గా ఎన్వీఎస్పీ.ఇన్ వెబ్ సైట్ లో గానీ ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా గానీ, కలెక్టరేట్ లో ఉన్న 1950 కాల్ సెంటర్ ద్వారా గానీ ఫారం-6ఎ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.
జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి మాట్లాడుతూ మాట్లాడుతూ గతంలో మండల స్థాయి అధికారులు ఓటు హక్కులు నమోదు చేసే వారని, ప్రస్తుతం టెక్నాలజీ పెరిగి సెల్ ఫోన్లో, ఆన్లైన్లో, మండల తాసిల్దార్ కార్యాలయాల్లో ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని తెలిపారు. నిజమైన ఓటు వేసి, మంచి నాయకులను ఎన్నుకోవాలని ఆమె తెలిపారు.
ముఖ్య అతిథి అయిన డి.ఎస్.ఎన్.ఎల్.యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్యులు సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలక భూమిక పోషిస్తాయని ప్రజా స్వామ్యానికి పునాది ఓటు హక్కు అన్నారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ప్రతి వ్యక్తి ఎలాంటి బేద భావాలు లేకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ భవిష్యత్తు ను నిర్ణయించేది ఓటరు మాత్రమే అని అన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియ జేసేందుకు పౌరుల బాధ్యతలను గుర్తు చేసి వారిలో స్ఫూర్తిని నింపేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామనీ అన్నారు.
అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ కళాశాలల్లో, పాఠశాలల్లో నిర్వహించి న వ్యాసరచన, వాకృత్వ, రంగవల్లుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు కలెక్టర్ అందజేశారు అనంతరం పి.డబ్ల్యూ.డి, ఓటర్లును, సీనియర్ సిటిజన్ ఓటర్లను, కలెక్టర్ సన్మానించారు. యువ ఓటర్లకు ఎపిక్ కార్డులను అందజేశారు. తొలుత ఎస్.ఆర్. శంకరణ్ సమావేశ మందిరం వద్ద ఏర్పాటు చేసిన ఓటరు నమోదు, నమూనా వాటర్ నమోదు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. సెల్ఫీ పాయింట్ వద్ద జాయింట్ కలెక్టర్ మరియు ఆర్డీవో తో కలిసి ఫోటో దిగారు.











ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు, అనకాపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా, అనకాపల్లి తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, యువ ఓటర్లు, పెద్ద ఎత్తున సంయుక్త పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# సముద్ర తాబేళ్లను పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి





**జిల్లా కలెక్టరు విజయ కి ృషన్**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి, జనవరి 25:** పర్యావరణ పరిరక్షణలో విశేషపాత్ర పోషిస్తున్న సముద్ర తాబేళ్లను కాపాడుకోవాలని అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కి ృష?న్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరు కార్యాలయంలో సముద్ర తాబేళ్ల పరిరక్షణకు తీసుకోవలిసిన చర్యలపై రెవిన్యూ, అటవీ, మత్స్యశాఖ, కాలుష్యనియంత్రణ శాఖ అధికారులతో జిల్లా కలెక్టరు సమావేశం నిర్వహించారు.

సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో సముద్రతాబేళ్లు పాత్ర ఎంతో కీలకమని, వాటిని పరిరక్షించుటకు, వాటి సంతతిని పెంపొందించుటకు క ృషిచేయాలన్నారు. సముద్ర తాబేళ్ల పరిరక్షణలో కీలకమైన శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. తీరప్రాంతంలో గ్రుడ్లు పెట్టడానికి వచ్చే తాబేళ్లను పరిరక్షించడంపై తీరప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. చేపల వేటలో తాబేళ్లకు హాని కలుగకుండా చూసేలా తీర ప్రాంత గ్రామాలలోని ప్రజలకు, మత్స్యకారులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని మత్స్యశాఖ అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు.

జిల్లా అటవీ అధికారి ఎం. శామ్యూల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తాబేళ్లు సుదీర ప్రాంతం నుండి డిశంబరు నుండి మే నెల వరకు గ్రుడ్లు పెట్టుటకు జిల్లా తీరప్రాంతానికి వస్తాయని తెలిపారు. తీరప్రాంతానికి చేరుకొనే సమయంలో మరపడవలు,ట్రాలర్లు యొక్క చేపల వలలలో తాబేళ్లు చిక్కుకుంటాయని, వాటిని మత్స్యకారులు సురక్షితంగా మరల సముద్రంలో విడిచిపెట్టాలన్నారు. అదేవిధంగా తాబేళ్లు వలలోనుండి వెళ్లిపోయే విధంగా మత్స్యకారులు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

సమావేశంలో సోషల్ ఫారెస్ట్ డి.ఎఫ్.ఒ. జి. లక్ష్మణ్, అనకాపల్లి, నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారులు షేక్ ఆయిషా, వి.వి.రమణ, జిల్లా మత్స్యశాఖ అధికారి ప్రసాద్, యలమంచిలి సబ్ డి.ఎఫ్.ఒ. ఎ.సునీల్ కుమార్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు జి.అనిల్ కుమార్, జ్యోతిర్మయి, మెరైన్ పోలీసు అదికారులు పాల్గొన్నారు.

# పశు అరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి






**కురుపాం, పెన్ పవర్, జనవరి-25,** పశు వైద్య శిబిరాల ను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్య అధికారిణి శైలజ అన్నారు. శనివారం కురుపాం మండలంలోని జరడ పంచాయతీలో పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి రైతులకు కు పలు ప్రభుత్వ పథకాలు కోసం వివరించారు.ప్రతి పాడి రైతు ఆర్థికంగా అభివ ృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యమం లో పశు వైద్య అరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.

# భారతమాతకు మరో రూపం ఆడపిల్ల











- ఆడపిల్ల దేశానికి గర్వకారణం
- జాతీయ బాలిక దినోత్సవ సందఠరేగా పెన్ పవర్ ప్రత్యేక చిత్రాలు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 25:** జాతీయ బాలిక దినోత్సవం సందఠరేగా నగరంలో సెయింట్ జోసెఫ్ కాలేజీ ఫర్ వుమెన్ జ్ఞానాపురం లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాలేజీ లెక్చరర్స్ విద్యార్థులను అభినందించి వారి భవిష్యత్తు ప్రణాళిక పై పలు అంశాలను విద్యార్థునులతో చర్చించారు వారికి బాలిక దినోత్సవ సందఠరేగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# వెలగపూడి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం







**రక్తదాన శిబిరానికి విశేష స్పందన భారీగా తరలివచ్చిన యువత**

**అభినందించిన ఎమ్మెల్యే వెలగపూడి**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 25:** విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామక ృష? బాబు.ఆధ్వర్యంలో ఆయన కార్యాలయం దగ్గర ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలు వార్డుల నుండి పెద్ద ఎత్తున అభిమానులు స్వఛరేదంగా రక్తదాన శిబిరం లో పాల్గొన్నారు.405 మంది దాతలు స్వఛరేదంగా పాల్గొని ఈ యొక్క రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఎమ్మెల్యే వారిని అభినందించి సర్టిఫికెట్ అందజేశారు.12వ వార్డు లీలా సుందరయ్య నగర్ నుండి అధిక సంఖ్యలో యువత రక్తదాన శిబిరంలో పాల్గొని స్వఛరేదంగా రక్తదానం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో 12వ వార్డు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు వార్డు అధ్యక్షులు గాడి సత్యం, వార్డు ఇన్చార్జి ఓమ్మి అప్పలరాజు విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, పందిరి నర్సింగు, రాపర్తి గణపతి, ధనాల ఈశ్వరరావు, గోపల్లి రామక ృష?, తిమోతి, గదిపాము రవి,బాల, ధన, కాయత గోవిందా, వానపల్లి గణపతి, విజయ, క ృష?వేణి, వరలక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

# చింతపల్లిలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు






**చింతపల్లి పెన్ పవర్ జనవరి 25:-** చింతపల్లిలో ఓటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు విద్యార్థులతో

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించినారు, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి ఓటు లేని మనిషి రక్షణ లేని మనిషి ఓటు హక్కు వినియోగిద్దాం మన ఉనికిని తెలియజేద్దాం ఓటు అమ్మ రాదు కొనరాదు ఓటు అనేది ప్రతి పౌరుడు హక్కు బుల్లెట్ కంటే బ్యాలెట్ బలమైనది అనే నిదానాలతో ర్యాలీ జరిగింది ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో పలు కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందఠరేగా డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఓటర్ల మీద అవగాహన ఉండాలని సూచించారు. విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్న కలెక్టర్






**పాడేరు,పెన్ పవర్ జనవరి 25.** అల్లూరి జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్ కుమార్ కు 2024.సంవత్సరానికి బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్ చేతుల మీదుగా తీసుకున్నారు. శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలలో ఈ అవార్డును కలెక్టర్ తీసుకున్నారు.గత ఏడాది ఓటర్ల జాబితా తయారీలో, సమ్మరీ రివిజన్ లో విశేస క ృషి చేసి ఓటర్ల జాబితా తయారీకి పలు సూచనలు,నూతన ఓటర్లను చేర్పించడం, అనర్హులను తొలగించడం, ఓటరు జాబితాలో అభ్యంతరాలను పరిష్కరించడం తదితర అంశాలను ద ృష్టిలో పెట్టుకుని ఆ అవార్డుకు కలెక్టర్ ఎంపికైన విషయం విదితమే.

కలెక్టర్ తో పాటు జిల్లాలో మరో నలుగురు అధికారులు, సిబ్బంది కూడా బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డును విజయవాడలో తీసుకున్నారు. అందులో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ఉప కలెక్టర్ వి.ఎస్. లోకేశ్వర్ రావు, ఎఇఆర్ఓ గా విధులు నిర్వర్తించిన రంపచోడవరం తహసిల్దార్ పి. రామక ృష?, పాడేరు పిఎస్ నంబర్ 153 బిఎల్ఓ వి. సౌందర్య, అరకు పిఎస్ నంబర్ 294 బిఎల్ఓ కె. సుదర్ రావు లు కూడా ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా అవార్డులు స్వీకరించారు.

# పెన్ పవర్ రిపోర్టర్ ఆరోగ్య పరిస్థితిపై వాకాబు చేసిన ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కె.బి పడాల్



**గూడెం కొత్తవీధి/చింతపల్లి పెన్ పవర్, జనవరి 25:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నర్సీపట్నంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గూడెం కొత్తవీధి పెన్ పవర్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు ఆరోగ్య పరిస్థితి గురించి ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కేబి పడాల్ వాకాబూ చేశారు. పెన్ పవర్ రిపోర్టర్ చంటి బాబుకు ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు.మీకు ఏ అవసరం వచ్చినా ఆదివాసి ట్రస్ట్ మీకు తోడుగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ పడాల్ ఆయనకు హామీ ఇచ్చారు. ఏ అవసరం వచ్చినా తక్షణమే ఫోన్ చేయాలని సహాయం చేయటానికి ట్రస్ట్ సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కేబీ పడాల్ ఫోన్లో వివరించారు.

# ఓనూరులో వృద్ధులకు రగ్గులు పంపిణీ చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ.








**పాడేరు,పెన్ పవర్ జనవరి 25.** అల్లూరి జిల్లా పాడేరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్,రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, సంయుక్త కలెక్టర్,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఆదేశాల మేరకు పాడేరు మండలం వంటలమామిడి పంచాయతీ ఓనూరు(పివిటిజి) గ్రామంలో చలి రగ్గులు పంపిణీ చేశారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మారుమూల (పివిటిజి) గ్రామం లో రెడ్ క్రాస్ సొసైటీ బ ృందం నేరుగా వెళ్లి చలి రగ్గులను పంపిణీ చేయసారు ఆ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.గిరిజన పల్లెల్లో అవగాహన కల్పించి పలు ఆరోగ్య సూత్రాలను ప్రజలకు తెలియజేసి సమాజం పట్ల అవగాహన కల్పించి,బాల్యవివాహాల నివారణ,నిషేధిత మాదకద్రవ్యాల వినియోగాలు సమాజంలో దుష్ప్రభావాలపై రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగరాజు,కార్యదర్శి గౌరీ శంకర్ ఆ గ్రామ ప్రజలకు వివరించారు.ప్రజలందరూ ఆరోగ్యవంతమైన జీవనశైలిని కొనసాగించాలని సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆదర్శ గ్రామంగా ఓనూరు గ్రామాన్ని తీర్చిదిద్దాలని రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి సూర్యారావు పిలుపునిచ్చారు.గ్రామంలో వ ృద్ధులందరికీ చలి రగ్గులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పేట్రిన్ సభ్యులు బొర్రా నాగరాజు, మేనేజింగ్ కమిటీ సభ్యులు రవి,జిల్లా కోఆర్డినేటర్ లోహితస్,తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ బాలికల సదన్ ను సందర్శించిన





- హెూం మంత్రి వంగలపూడి అనిత
- బాలికల సదన్ లో తాజా పరిస్థితిలపై మంత్రి ఆరా..
- బాలికలతో మాట్లాడి,యోగక్షేమాలు అడిగితెలు సుకున్న హెూం మంత్రి..
- హెూం మంత్రి వంగలపూడి అనిత కామెంట్స్:

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జనవ రి 25 :**విశాఖ బాలికల సదన్ లో మొత్తం 56 మంది బాలికలు ఉన్నారు.ఇద్దరు బాలికలను వాళ్ళ ఇంటికి పంపించారు.ఇద్దరిని బాలికలను మాత్రం సమీపంలో ఉన్నా బాలికల హెూంకు పంపించారు.వేరువేరు రాష్ట్రాలకు చెందిన బాలికలు ఉన్నారు.కొంతమంది చిన్న పిల్లలు కూడా ఉన్నారు.బాలికల సదన్ లో చదువుతో పాటు వివిధ రంగాల్లో శిక్షణ పొందుతున్నారు.
కొంతమంది బాలికలు మానశికంగా ఇబ్బంది పడుతున్నారు,వైద్యుల పర్యవేక్షణలో పిల్లలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.ప్రతిపక్షాలు బురద జల్లుతున్నాయి.చిన్న పిల్లలపై రాజకీ యాలు చేయాల్సిన అవసరం లేదు. తల్లిదండ్రు ల ప్రేమకు పిల్లలు దూరమై ఉన్నారు. చట్టపరం గా కోర్టులు నుండి ఆర్డర్ వస్తేనే,బాలికలు వాళ్ళ వాళ్ళ ఇంటికి వెలతారు.పిల్లలను రక్షించే బాధ్య త ప్రభుత్వానిది.ఎవ్వరో గుర్తు చేయాల్సిన అవసరం లేదు.మా బాధ్యత మాకు తెలుసు.
సమస్య పరిష్కారం అయిన భవిష్యత్తులో ఎలాంటి సమస్య రాకూడని ఈరోజు బాలికల సదన్ ను సందర్శించాను.వైసీపీ ట్విట్టర్ అకౌం ట్ లో 80 శాతం తప్పులు.గత ఐదు సంవత్స రాలు అబద్ధాలతో గడిపేసారు.ఇప్పుడు కూడా ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారు.ప్రజల ను అన్నింటిని గమనిస్తున్నారు.తప్పు చేసిన వాళ్ళకి ఖచ్చితంగా శిక్ష పడుతుంది.రామతీర్థం విషయంలో ముద్దాయికి-సాక్షికి తేడా తెలియక పోవడం బాధాకరం.ఐదు సంవత్సరాలు రాష్ట్రా న్ని దోసేశారు.దావోస్ విషయంలో కూడా ఇష్టా నుసారంగా మాట్లాడుతున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 15వ జాతి ఓటర్ల దినోత్సవం.




**అరకులోయ పెన్ పవర్ 25:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకులోయలో జాతీయ సేవ పథకం రాజనీతి శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో 15 జాతీయ ఓటర్ల దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలో ప్రిన్సిపల్ కె భరత్ కుమార్ నాయక్ అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థి ఓటర్ గానమోదు కావాలన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు
పి.నాగబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఒక ఆయుధంలా పనిచేస్తుందన్నారు. దీనిలో భాగంగా మండల కార్యాలయ సిబ్బంది కళాశాల సిబ్బంది విద్యార్థులు కలిసి ఒటర్స్ డే ప్రతిజ్ఞను చేసి, ఒటర్స్ డే ప్రాధాన్యతను తెలియజేస్తూ రాలిని మానవహారాన్ని చేపట్టారు.క కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే పుష్పరాజు ఐక్యుఎసి కోఆర్డినేటర్ పి కొండబాబు ఎన్ ఎస్ ఎస్ పి ఓ వై విజయలక్ష్మి అధ్యాపకులు ఎల్ ఎం ఎస్ గణేష్ పి సుందరి రాణి ఎస్ రాజు బి లచ్చన్న ఎస్ సొంబాబు ఎస్ సురేష్ వి కామేశ్వరరావు ఎస్ అప్పారావు, కె భవాని, కె అంబిక,కె దొన్ను, కె సునీల్ కుమార్, డిటి కె మత్స్యరాజు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ ఎస్ మత్స్యరాజు వీఆర్వోలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు





**పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసిన జేసీ**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్ జనవరి 25 :**పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారం జరగబో యే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పా ట్లను జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పరిశీలించారు. శనివారం పరేడ్ మైదానాన్ని సందర్శించిన ఆయన అక్కడ ఏర్పాట్లను సుని శితంగా పరిశీలించారు. ప్రధాన వేదిక, ఓపెన్ టాప్ అలంకరణ, వీఐపీల సీటింగ్, సామాన్య పౌరులు వేచి ఉండేందుకు అనుగుణంగా గ్యాల రీల ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివ ృద్ధి పథకాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేస్తున్న శకటాల తాజా పరిస్థితిని సమీక్షించిన ఆయన సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్టాళ్లు, వివిధ పరికరాలు, పత్రాల అందజేతకు సంబంధించిన స్టాళ్లను చూసిన ఆయన అక్కడ ఎలాంటి ఇబ్బందీ లేకుండా పక్కా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు చెప్పారు. మెయిన్ స్టేజీ వద్ద జరుగుతున్న అలంకరణ పనులను, వీఐపీ, మీడియా, సామాన్య పౌరులు కూర్చునే సీటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. సాంస్క ృతిక కార్యక్రమాల నిర్వహణ, పబ్లిక్ అడ్రస్ సిస్టం, అవార్డుల బహుకరణ తదితర కార్యకలాపా లకు సంబంధించిన ఇన్ఛార్జ్ అధికారులు అప్ర మత్తంగా ఉండాలని, సమన్వయంతో పక్కా ఏర్పాట్లు చేసుకోవాలని, కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించాలని సూచించారు.
అభివ ృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రదర్శన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివ ృద్ధి పథకాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో తొమ్మిది శకటాలను ఏర్పాటు చేస్తున్నారు. స్వఛ్ఛ ఆంధ్ర - స్వఛ్ఛవిశాఖపై జీవీఎంసీ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంపై విద్యాశాఖ, ఎస్ఎస్ఏ, దీపం-2 పథకంపై సివిల్ సప్లైస్, నా ఆరోగ్యం - నా హక్కు అనే అంశంపై వైద్యారోగ్య శాఖ, పేదరికం లేని సమాజమే - మన ప్రభుత్వ ఆశయం అనే అంశంపై డీఆర్డీఏ, మహిళా సాధికారతను తెలియజేస్తూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, పీఎం సూర్యఘర్ విశిష్టతను తెలియజేస్తూ ఈపీడీ సీఎల్, ప్రగతికి 10 సూత్రాల స్వరా?ంధ్ర సాకారం అనే అంశంపై గ ృహ నిర్మాణ శాఖ శకటాలను ప్రదర్శించేందుకు సన్నద్ధమవుతున్నాయి. సం బంధిత ఏర్పాట్లను ఇన్ ఛార్జి అధికారి అయిన సాంఘిక సంక్షేమ శాఖ డీడీ పర్యవేక్షిస్తున్నారు. అలాగే వివిధ రకాల ఉత్పత్తులను, కార్యక్రమా లను, సాధించిన ప్రగతిని వివరిస్తూ వ్యవసా య, పశుసంవర్ధక, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, మత్స్యశాఖ, ఐసీడీఎస్, డ్వామా, ఎస్సీ, బీసీ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటితో పాటు వివిధ పరికరాలు, పత్రాల కూడా పేదలకు అందజేయ నున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లు సాగు తున్నాయి. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భా గంగా అరగంట పాటు వివిధ పాఠశాలల విద్యా ర్థుల చేత ఎనిమిది రకాల దేశభక్తి గీతాలతో కూడిన సాంస్క ృతిక కార్యక్రమాల నిర్వహించేం దుకు యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేస్తోంది.





## లక్ష ప్రమిదల దీపోత్సవం కరపత్రాల విడుదల

పాల్గొన్న టిడిపి ప్రధాన కార్యదర్శి విజయ్





**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 25) :**రానున్న భీష్మ ఏకాదశి సందర్భంగా శ్రీషిర్డీసాయి ఆలయంలో జరుగనున్న 23వ లక్ష ప్రమిదల దీపారాధన మహెూత్సవానికి సంబందించిన కరపత్రాలను మరియు పోస్టర్లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆవిష్కరించారు. ఫిబ్రవరి 8, శనివారం బీష్మ ఏకాదశి సందర్భంగా షిరిడిసాయి ఆలయ ప్రాంగణంలో అనేక ఆద్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఉదయం గం. 5:15 నిమిషాలకు కాగడ హారతితో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అనంతరం గం. 6:30 నిమిషాలకు నిత్యపూజ, నిత్య హెూమం జరుగును. గం. 8:00 నిమిషాల నుండి సాయిబాబా సామూహిక అభిషేకాలు నిర్వహించబడతాయి. అభిషేకానికి ముందుగానే భక్తులు తమ పేర్లు నమోదు చేయించుకోవాల్సినదిగా ఆలయ కమిటీ సూచించింది. మధ్యాహ్నం 12:00 గంటలకు హారతితో పాటుగా అన్నసమారాధన కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ ఛైర్మన్ పెదిరెడ్ల చింతూ తెలిపారు. సాయంత్రం గం. 5:00 గంటలకు ఎన్.టి.ఆర్. మినీ స్టేడియంలో లక్ష ప్రమిదల దీపారాధన మహెూత్సవం ఘనంగా జరుగుతుంది. దీపారాధన కార్యక్రమాన్ని గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మరియు పద్మావతి దంపతులు ప్రారంభిస్తారని ఆలయకమిటీ తెలిపింది. వీరితో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, సువర? దంపతులు మరియు 25వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్, దివ్యశ్రీ దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. భక్తులు తమ సంత ృప్తి కోసం దీపాలను వెలిగించడానికి కొవ్వొత్తులు మరియు అగ్గిపెట్టెలు తీసుకురావలసిందిగా కోరారు. దీపారాధన అనంతరం సామూహిక విష? సహస్రనామ పారాయణ, సాయిచాలీసా పారాయణ, భజన కార్యక్రమాలు నిర్వహించబడతాయని, రాత్రి 9:00 గంటలకు శేజ్ హారతి సమర్పించి కార్యక్రమం ముగుస్తుందని ఆలయకమిటీ ఛైర్మన్ చింతూ తెలిపారు.

## అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, జనవరి 25 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయండి.







**ఆవిద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి ఉన్నతంగా తీర్చిదిద్ద వలసిన బాధ్యత ఉపాధ్యాయులదే.**

**ఐటిడిఏ పి.ఓ.వి.అభిషేక్.**

**పాడేరు,పెన్ పవర్ జనవరి 25.**అల్లూరి జిల్లా పాడేరు గిరిజన విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పటిష్టమైన పునాదులు వేయాలని ఐటిడిఏ పి.ఓ వి. అభిషేక్ పేర్కొన్నారు.లోచలిపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జరిగిన (తెలుగు,ఆంగ్లం,హింది). ఉపాధ్యాయుల రెండు రోజుల పునశ్చరణ తరగతులు ముగింపు కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ సూపర్ 50.శిక్షణా తరగతులను ప్రతీ సంవత్సరం కొనసాగించాలని సూచించారు.
ప్రతీ తరగతిలోను ఆణిముత్యాల్లాంటి విద్యార్థులు ఉంటారని చెప్పారు.వారిని చూసినపుడే సూపర్ 50.తరగతులు నిర్వహించడానికి శ్రీకారం చుట్టామన్నారు.బేస్ లైన్ ఎగ్జామ్లో గుర్తించిన సి.డి. గ్రూపుల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని చెప్పారు. విద్యార్దులను ఉన్నతంగా తీర్చి దిద్దవలసిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు.విద్యార్థుల్లో
ఆత్మవిశ్వాశాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రతీ విద్యార్థి ఉన్నతంగా చదువుకోవాలని అన్నారు.విద్యార్థులకు కేరీర్ గైడెన్సుపై అవగాహన కల్పించాలన్నారు.విద్యార్థులు గణితంలో వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. గణితంలో ప్రమాణాలు పెరిగే విధంగా బోధించాలని స్పష్టం చేసారు.గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల్లో కనీసం 30.శాతం ఉత్తమ విద్యార్థులుగా ఎదిగాలన్నారు. పాడేరు ముఖచిత్రం మారిపోతుందన్నారు.
గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎల్.రజని మాట్లాడుతూ ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ మంచి తోడ్పాటును అందించారని అన్నారు.విద్యాఅభివ ృద్ధికి క ృషి చేసారని చెప్పారు.
ఈ కార్యక్రమంలో(తెలుగు, ఆంగ్లం,హిందీ) ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో విద్య వైద్యంపై మాట్లాడే అర్హత గిడ్డి ఈశ్వరి కి లేదు

- మాజీ ఎమ్మెల్యే గారు దిగజారుడు రాజకీయాలు మానుకోండి
- కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత శిశు మరణాలు ఎక్కువ
- ఎంపీపీ కోరాబు అనూష దేవి
- సర్పంచులు ఫోరం అధ్యక్షులు శ్రీమతి దురియా పుష్పలత



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 25:-**
చింతపల్లి మండలం వాంగెడ్డ కొత్తూరు గ్రామంలో వారంరోజుల వ్యవధి ముగ్గురు నవజాత శిశువులు మరణిస్తే దానిని వక్రీకరించి ప్రకటనలు చేయడం మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని వైసిపి మండల నాయకులు మండిపడ్డారు.నిజాలను వక్రీకరించి ప్రకటనలు చేయడం ఆమెకు అలవాటని ఒక ప్రకటనలో దుయ్యబట్టారు.మాప్రభుత్వంలో గర్భిణీ స్త్రీలకు భర్తు వెయిటింగ్ హాల్ పెట్టి మెరుగైన వైద్యం అందించే వారిని, అందువల్లే మాతాశిశు మరణాలు లేవనీ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సరియైన పరియవేక్షణ లేక శిశు మరణాలు జరుగుతున్నాయనీ అన్నారు.వారం రోజుల వ్యవధిలో ఒకే గ్రామం లో ముగ్గురు చిన్నారులు మరణిస్తే కనీసం ఆ కుటుంబాలను పరమార్శించనీ మీరు వాస్తవాలను ప్రక్కన పెట్టి విమర్శలు చేయడం మీకు సిగ్గు గా లేదా? పిల్లలు చనిపోయి వారం రోజుల తర్వాత అంటే 20 వతేదిన మెడికల్ క్యాంపు పెట్టి వెంటనే మెడికల్ పెట్టామనీ ప్రకటనలు ఇవ్వడానీ ప్రజలు చీదరిస్తున్నారని అన్నారు.బిడ్డలు పోయి మనస్థాపానికి గురి అయిన ఆ కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చిన శాసనసభ్యులు శ్రీ మత్యరాస విశ్వేశ్వరరాజు గారిని శిశు మరణాలు పై రాజకీయం చేస్తున్నారనడం మీ అవివేకానికీ నిదర్శనం ఆని అన్నారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ పై ఆనేక ఆరోపణలు ఉన్నాయనీ రోగులు వెళితే కనీసం పట్టించుకోరనీ తిడుతారనీ,కసురుకుంటారని చింతపల్లిలో ఎవరిని అడిగినా చెబుతారు.బాధిత కుటుంబాలు శిశువులను ఆసుపత్రి తీసుకుని వెళితే పట్టించుకో పోవడం వలనే మా పిల్లలు మరణించారని, ఆమె సరియైన ట్రీటుమెంటు ఇచ్చి ఉంటే మా పిల్లలు బతికే వారనీ, హాస్పిటల్ లోనే సూపర్డెంట్ ప్రభావతి టిక్ టాక్ వీడియోలు చేయడం పై ఉన్న శ్రద్ధ , హాస్పిటల్ కి వచ్చిన రోగులపై లేదు
స్టాప్ ఫోన్ చేసి పేషెంట్లు వచ్చారని చెప్పినా కనీసం ఆమె రాలేదని మీడియా ముందుఆవేదనతో వాపోయారు.అలాంటి వారిని వెనుకేసుకు రావడం మీకు సిగ్గు గా లేదా? మా ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో విధ్య వైద్యం కోసం పెద్దపీటం వేసింది.అందులోభాగం గానే పాడేరు లో మెడికల్ కాలేజీ చింతపల్లి లో 100 పడకల ఆసుపత్రి శరవేగంతో నిర్మాణం పనులు జరుగుతున్నాయి.మాప్రభుత్వ హయాంలో ఊరూరా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఎటువంటి జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకునేవారు.ఇప్పుడు ఆపరిస్థితేలేదు.మీకు ఏమైనా చిత్తశుద్ధి ఉంటే ఆ గ్రామం సందర్శించిన వాస్తవాలు తెలుసుకొని ప్రకటనలు చేయడం మంచిది అంతేగానీ వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడాని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం.
ఎంపిపి కొరాబు అనూష దేవి, సర్పంచులు ఫోరం అధ్యక్షులు శ్రీమతి దురియా పుష్పలత, చౌడేపల్లి సర్పంచ్ శ్రీమతి గెమ్మెలి లలిత కొత్తపాలెం సర్పంచ్ శ్రీమతి వనగల సోమరత్నం, మండల కోప్సన్ సభ్యులు నాజర్ వల్లీ, మాజీ వైస్ ఎంపిపి బూసరి కృషా?రావు, సీనియర్ నాయకులు సాగిన గంగన్నపడాలు,వనగల బెన్నిబాబు,దాసరి మత్సరాస, గెమ్మెలి సింహాచలం,పీసా ఉపాధ్యక్షులు లోచలి రాజారావు,పదపూడి మధు, పసుపులేటి మత్యలింగం పడాల్ పాల్గొన్నారు.

## మారి వలస కళాశాలలో ప్రవేశం సాధించండి.

ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్.








**పాడేరు,పెన్ పవర్ జనవరి 25.** అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో 50.విద్యార్థులందరూ మారి వలస కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సులో ప్రవేశం పొందాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ సూచించారు.శనివారం గుత్తులుపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు.పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక బోధనను అందిస్తున్న (సూపర్ 50. తరగతి)ని ఆయన సందర్శించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పదవతరగతి లో ఉత్తమ మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను సాధించాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏమవుతారని అడిగి తెలుసుకున్నారు.ఒక విద్యార్థి ఐఏఎస్ ఆఫీసర్ని అవుతానని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు.ఆత్మవిశ్వాసంతో చదవాలని విద్యార్థులకు హితవు పలికారు.
ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఎల్.రజని , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం







**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 25) :**నర్సీపట్నంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నం నియోజకవర్గ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి వివి.రమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక ఆర్టీసి కాంప్లెక్స్ జంక్షన్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు డిగ్రీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఖచ్చితమైన ఓటు హక్కు వినియోగంపై నియోజకవర్గంలో నాలుగు మండలాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆర్డీవో చేతుల మీదుగా సర్టిఫికేట్, జ్ఞాపికను అందజేశారు. నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువకులకు ఓటరు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందరరేగా ఆర్డీవో రమణ మాట్లాడుతూ ప్రపంచంలోనే బలమైన ప్రజాస్వామ్య దేశం మనదని అన్నారు. ఈ ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రజల చేతుల్లో ఆయుధమన్నారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువకులంతా విజ్ఞతతో ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం తహశీల్దార్ ఎల్. రామారావు, మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, మండల కార్యాలయ సూపరింటెండెంట్ విహెచ్ వి.రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ్యులు గణబాబు ఆదేశాలతో పూడికతీత చర్యలు









**గోపాలపట్నం, పెన్ పవర్, జనవరి 25 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్, పచ్చిమ శాసనసభ్యులు గణబాబు స్థానిక శ్రీరామ్ నగర్, శ్రీనుబాబునగర్ రైతుభజార్లో పర్యటించారు. పర్యటనలో భాగంగా గెడ్డలు అపరిశుభ్ర వాతావరణంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇంజనీరింగ్ విభాగనికి పూడికతీత చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు. జోన్ 8 జోనల్ కమిషనర్ హేమవతి అసిస్టెంట్ మెడికల్ అధికారి డాక్టర్ అప్పలనాయుడు శానిటేషన్ సూపర్వైజర్ వెంకటరమణ తక్షణమే గెడ్డలు శుభ్రపరచాలని ఆదేశాలతో 92వ వార్డు శానిటేషన్ ఇన్స్పెక్టర్ గోపి, సచివాలయం కార్యదర్శులు కార్మికులతో చర్యలు చేపట్టారు. ఔట్ సోర్సింగ్ సూపర్వైజర్ దమ్ము శ్రీనివాసరావు, కార్మికులతో కలిసి గెడ్డలు శుభ్రపరచడం జరిగింది. ఈ సందరరేగా స్థానికులు ఎమ్మెల్యే గణబాబుకు, జీవీఎంసీ అధికారులకు క ృతజ్ఞతలు తెలియచేశారు.

# 89వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే గంట తనయుడు రవితేజ







**గోపాలపట్నం, పెన్ పవర్, జనవరి 25 :** భీమిలి నియోజకవర్గం, 89వ వార్డు, భగత్ సింగ్ నగర్ శివాలయం ప్రాంతములో శుక్రవారం పలు అభివ ృద్ధి పనులకు ప్రారంభ కార్యక్రమానికి టీడీపి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు తనయుడు గంట రవితేజ పాల్గొన్నారు. ఆయనతో వార్డ్ కార్పొరేటర్ దాడి రమేష్, బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రోటోకాల్ కన్వీనర్ బాల రాజేశ్వరరావు ఉన్నారు. ముందుగా ఆలయ సంఘ సభ్యులు, ప్రాంత ప్రజలు గంట రవితేజకి స్వాగతం పలికారు. అనంతరం భగత్ సింగ్ నగర్ లో పార్క్ మరియు రోడ్ పనులుకు శంకుస్థాపన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు అధ్యక్షులు బొడ్డేటి విజయ్, జి.విజయ్ మరియు టిడిపి, బిజెపి, జనసేన కూటమి నాయకులు కాలనివాసులు పాల్గొన్నారు .

# ఆడబిడ్డలకు నాణ్యమైన సేవలు అందించండి.



ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్.








**పాడేరు,పెన్ పవర్ జనవరి 25.**గిరిజన పుత్రికలకు నాణ్యమైన సేవలు
అందించాలని ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్ పేర్కొన్నారు రూ 6.లక్షల వ్యయంతో ఆదునీకరించిన స్థానిక తలారిసింగి బాలసదనం భవన్నాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.
ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మహిళలకు, బాలలకు స్త్రీశిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు.రూ.2.5 కోట్లతో 35.అంగన్వాడీ భవనాలను నిర్మించామన్నారు.మూడు నెలలో గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు సకాలంలో పూర్తి చేసారని చెప్పారు.కొత్తగా 23. అంగన్వాడీలు మంజూరయ్యాయని చెప్పారు.గిరిజన ప్రాంతానికి నిధులు మంజూరు చేస్తోందన్నారు.అనంతరం ఐసిడిఎస్ అధికారులు
ఐటీడిఏ పి.ఓ ను శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి సత్కరించారు.తన తల్లి కేంద్ర ప్రభుత్వం సీనియర్ అసిస్టెంట్ గా రిటైర్ అయ్యారన్నారు. మహిళలంటే తనకు అమితమైన గౌరవం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పి.డి.ఎన్. సూర్యలక్ష్మి,గిరిజన సంక్షేమ శాఖ ఎఇఇ.దుర్గా ప్రసాద్, పలువురు సిడిపి ఓలు, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీకే వీధి మండల సర్వసభ్య సమావేశము వాడివేడిగా





**గూడెం కొత్త వీధి / చింతపల్లి పెన్ పవర్ జనవరి 25:**-జికెవీది మండల సర్వసభ సమావేశం బోయినకుమారి ఆధ్వర్యంలో, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అధ్యక్షతన ప్రారంభమై పలువురు సర్పంచులు ఎంపీటీసీలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సరియైన సమయంలో విధులకు రాకపోవడం , కొంతమంది ఉపాధ్యాయులు అసలు స్కూల్ కి రాకపోవడం విద్యార్థుల పరిస్థితి అయోమయంగా ఉంది ఇప్పటికైనా సరైన మార్గంలో విద్యా వ్యవస్థని గాడిలో పెడతారని కోరుతున్నారు వివిధ శాఖల అధికారులకు నిలదీస్తున్న, ఎం పిటిసి, బుజ్జి బాబు.
జికెవీది మండలం లో, జరిగిన సర్వసభ్య సమావేశంలో గాలి కొండ ఎం పిటిసి, అంపురంగి బుజ్జి బాబు.ట్రైబల్, వెలేర్ జెఇ ని, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2023నుండి2024మార్చి, వరకు మండలం లో, వివిధ గ్రామాల్లో,మెటల్,సిసి, బీట్ రోడ్లు కోసం, కోట్లు, రూపాయలు, కేటాయించి, పనులు జరగకుండానే, కోట్లు, రూపాయలు కాంట్రాక్టు ల, ఖాతాలో జమ చేయడం జరిగింది.కాని పనులు మాత్రం, జరగలేదు.అని,నిలదీయటం జరిగింది.అలాగే ప్రభుత్వం డోలి, మోతలు లేని గ్రామాలు చేయాలని ఉంటున్నప్పటికీ, చాల కాలం నుంచి వివిధ గ్రామాల్లో రోడ్లు, మంజూరు అయ్యాయి కానీ ఫారెస్ట్, శాఖ అనుమతులు లేక ,లక్కవరపు పేట, పంచాయతీ సురవరం, గాలి కొండ, పంచాయతీ ఆకులూరు,ఇటు వంటివి మండలం లో చాలా రోడ్లు మధ్యంతరం గా, ఆగిపోయినా, కాబట్టి ఫారెస్ట్ శాఖ వారు తక్షణమే రోడ్లు లకు అనుమతులు మంజూరు చేయాలని, డిమాండ్ చేశారు.
ఈ సమావేశమునకు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దారు దుమంతి సత్యనారాయణ, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ జ్యోతి బాబు, వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు, ఎంఈఓ తగ్గి సత్యనారాయణ, తదితర శాఖల నుండి అధికారులు ఎంపీటీసీ సర్పంచులు పాల్గొన్నారు

## విజయసాయిరెడ్డి రాజీనామా పెద్ద డ్రామా

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్



**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 25) :** రాజీనామా అంటూ తప్పించుకునేందుకు విజయసాయిరెడ్డి ప్రయత్నిస్తున్నారని, జగన్ తో కలిసి డ్రామాలు ఆడుతున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆరోపించారు. విజయసాయిరెడ్డి రాజీనామాపై శనివారం నర్సీపట్నం తన నివాసంలో విజయ్ స్పందించారు. జగన్ పార్టీ భూస్థాపితం అవుతుందనే సంకేతమే విజయసాయిరెడ్డి రాజీనామానని, భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలు వైసీపీని వదిలిపెట్టే పరిస్థితి వస్తుందని తెలిపారు. విజయసాయిరెడ్డి చేసిన అక్రమాలపై తానే స్వయంగా పిర్యాదు చేస్తానని, గత ప్రభుత్వ హయాంలో రామతీర్థం ఘటన నుంచి అనేక అన్యాయాలు జరిగాయని ఆరోపించారు. చంద్రబాబును రామతీర్థానికి వెళ్లకుండా అడ్డుకున్నప్పటి సంఘటనను ప్రస్తావిస్తూ, అప్పటి దారుణాలకు బాధ్యులు తప్పించుకోలేరని స్పష్టం చేశారు. అశోక్ గజపతిరాజు ఆస్తులను కాజేయడం కోసం సింహాచలం దేవస్థానం చైర్మన్ గా వేరే వ్యక్తిని నియమించారని, ఆస్తుల కోసం హింసించిన వ్యక్తి విజయసాయిరెడ్డేనని ఆరోపించారు. శనివారాలు వస్తే ఏ ఇల్లు పగలగొడతారో, ఏ కంపెనీ నుంచి డబ్బులు డిమాండ్ చేస్తారో అనే భయాందోళనలు ప్రజల్లో పెరిగాయని అన్నారు. దసపల్లా ఆస్తుల కబ్జా, వాల్తేర్ క్లబ్ సంఘటనలు విశాఖ ప్రజలు మరిచిపోలేరని, కోవిడ్ సమయంలో నలంద కిషోర్ను ఇబ్బంది పెట్టిన విషయం కేవలం ఉదాహరణ మాత్రమేనని అన్నారు. టీడీపీ నాయకులు కళా వెంకటరావు, అచ్చెన్నాయుడులను అన్యాయంగా అరెస్టు చేయించారని, పార్టీ నాయకులను టార్గెట్ చేశారని పేర్కొన్నారు. రుషికొండ నిర్మాణాల్లో విజయసాయిరెడ్డి పాత్ర ఉందని, తన కూతురునే సీపోర్ట్ అనే సంస్థ యాజమానిగా పెట్టిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ చర్యలన్నీ రాజకీయ ప్రయోజనాల కోసం విజయసాయిరెడ్డి ముందుకు నెట్టారని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో టీడీపీ నాయకులపై అనేక కేసులు పెట్టించారని, కానీ తమ పార్టీ నాయకులు ధైర్యంగా ప్రతిఘటించారని చెప్పారు. వైసీపీ నాయకులు చేసిన ప్రతీ అక్రమాలపై విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని చింతకాయల విజయ్ పేర్కొన్నారు.

## కించాయిపుట్టు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 25.**మండలంలో గల కించాయిపుట్టు పంచాయతీ కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించు కొని గ్రామ సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామస్తులు విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బంది కే మచ్చు బాబు ధనలక్ష్మి తరుణ్ లు మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎన్నికలలో ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. న్యాయం సమానత్వం ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ద్వారానే లభిస్తుందన్నారు. మన ఓటు హక్కు ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరి మీద ఉందని అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య భారతంలో ఓటు ఓ ఆయుద్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రౌండ్ ను పరిశీలిస్తున్న సిటీ ప్లానర్ మీనా కుమారి, రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్





**గాజువాక పెన్ పవర్ జనవరి 25:**మహా విశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డు పరిధిలో సిద్ధార్థ నగర్, కాళింగ వీధి కి అనుకొని ఉన్న గ్రౌండ్ ను పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం సిటీ ప్లానర్ మీనాకుమారి .ఈ సందర్భంగా వారు గ్రౌండ్ ని పరిశీలించి గ్రౌండ్ కు ఆనుకొని జరుగుతున్న గృహ నిర్మాణపు పనులను తక్షణమే నిలిపివేయాలని, గ్రౌండ్ ని సర్వే చేసి తక్షణమే నివేదిక ఇవ్వాలని సర్వేర్ ను సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రాజన్ రాజు, సీనియర్ నాయకులు ప్రగడ దానయ్య, కనక సత్యనారాయణ, మల్ల రాము, కడుపట్ల శ్రీను, జాన్ రమేష్, పాల్, ఎం రాము, జీవీఎంసీ అధికారులు టౌన్ సర్వేర్ జగదీష్ , టిపిఓ వరప్రసాద్ ,చొప్ప శ్రావణ్ పాల్గొన్నారు.

## దశబ్ద కాలం గా పెండింగ్ లో ఉన్న గ్రౌండ్ న ఎమ్మెల్యే సహకారం తో పూర్తి

75 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు కి శంకుస్థాపనలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం





**గాజువాక :: పెన్ పవర్, జనవరి 26:**కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కి పెద్ద పీట వేస్తుందని అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి , 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం అన్నారు. శనివారం జీవీఎంసీ 87 వార్డు లో సుమారు 75 లక్షలు అభివృద్ధి పనులు కి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ పనులు అన్ని పూర్తి చేస్తామని ఇండోర్ స్టేడియం మరియు ప్రధాన గెడ్డను అభివృద్ధి చేయటం లక్ష్యం గా పెట్టుకున్నామని అన్నారు. రెండు నెలల్లో సుమారు పది కోట్ల రూపాయలు తో అభివృద్ధి పనులు కి శంకుస్థాపన చేయనున్నామని అన్నారు. స్మార్ట్ వార్డు గా అభివృద్ధి చేస్తానని గ్రేటర్ లో అభివృద్ధి లో ప్రథమ స్థానం మన వార్డు ఉండేటట్లు చేస్తానని హామీ ఇచ్చారు. దశబ్ద కాలం గా పెండింగ్ లో ఉన్న గ్రౌండ్ న ఎమ్మెల్యే సహకారం తో పూర్తి చేస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జనసేన వైస్ ప్రెసిడెంట్ కర్రి నరసింగరావు, ఇందిరా ప్రియదర్శిని,సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్, ద్రోణాద్రి అప్పలనాయుడు,కనక సత్యం, దాలయ్య, ఏటీయన్ మూర్తి,కడుపట్ల శ్రీను, జాన్ రమేష్,కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, బోండా శ్రీను, నాగరాజు, సూరిబాబు, నూకరాజు,పాల్,నాగేశ్వరావు,మోహన్ రావు, కర్రి రాజు, గోకాడ భాస్కర్ , సచివాలయం సిబ్బంది మహాలక్ష్మి, విశ్వకాంత్,జయశ్రీ, దుర్గాప్రసాద్, గండి వెంకటరమమూర్తి, చరణ్ తేజ, మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- మండల అధ్యక్షుడు ఆర్. శ్రావణ్ కుమార్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 25.**జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఆర్.శ్రావణ్ కుమార్ అధ్యక్షతన శనివారం మండల బాడి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ని బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్లే విధంగా మండల బాడీ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. ఏ సమస్యలు ఉన్న మండల నాయకుల దృష్టికి తీసుకురావాలని, బూత్ కమిటీ, పంచాయతీ కమిటీ సభ్యులు పార్టీ బలోపేతనికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కే చందు, ప్రధాన కార్యదర్శి జి సతీష్ కుమార్, కార్యదర్శి ఉత్తేజ్, నాయకులు సీతారాం, హరి రాంబాబు, కే సింహాచలం, దామోదరం, ఉమా, పరశురాం,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దేవీ భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లోభారీ అన్న ప్రసాదం





**గాజువాక: పెన్ పవర్ జనవరి 25:**జీవీఎంసీ పరిధి 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీ శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ప్రియదర్శిని కాలనీ వాస్తవ్యులు లంకాడ శ్రీను, రేవతి దంపతుల కుమారుడు వినయ్ వర్మ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో భారీ అన్న ప్రసాదం ను నిర్వహించారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ భక్తులకు స్థానిక నివాసులైన అందరికీ స్వామి వారి దర్శనార్థం వచ్చిన ప్రతి భక్తులకు అన్న ప్రసాదంనిర్వహించడం జరుగుతుంది అన్నారు. స్వామివారి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని వెంకటేశ్వర స్వామిని కొలుద్దాము అని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్ చంద్ర, తాతయ్య చార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శనివారం లంబాల దుర్గాప్రసాద్ వారి బృందంచే అన్నమాచార్య కీర్తనలు ఆలపించబడుతుంది. జనవరి 29 బుధవారం అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామి మహాభిషేకం మరియు హోమము జరుపబడును. 30వ తేదీ శ్రావణి నక్షత్రం సందర్భంగా స్వామివారికి మహాభిషేకం నిర్వహించబడును అని ఆలయ నిర్వహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ వర్మ, జయలక్ష్మి, వరలక్ష్మి, గౌరుసు రామలక్ష్మి,ఉషారాణి, బి. వరలక్ష్మి, నాగమణి,చిట్టమ్మ,కాంతమ్మ,,చిన్నమ్మలు, పండూరి సత్యవతి,లక్ష్మమ్మ,గవర లక్ష్మి, జి. పద్మావతి, కే. భవాని, కనకమహాలక్ష్మి, రూప, సావిత్రి, జ్యోతి, పద్మ,లతా, బావనమ్మ, రూపా దేవి, చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## వాహనదారులు హెల్మెట్ ధరించండి సురక్షిత ప్రయాణం చేయ్యండి.

ఎస్ ఐ లు కిషోర్ వర్మ , శంకరరావు లు ముమ్మర తనిఖీలు.



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 25:** ద్విచక్ర వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం సాగించాలని కొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ, మంప ఎస్ ఐ శంకరరావు లు అన్నారు. కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్లు పరిధిలో శనివారం ముమ్మరంగా పలు రహదారుల్లో వారు వాహనాల తనిఖీ నిర్వహించి ప్రతి వాహన దారునికి చూసించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని , పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించి ఆటోలు నడపవద్దని తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, ఇతర రికార్డులతోనే ప్రయాణం చేయాలని సూచించారు. ప్రధానంగా మైనర్లు కు వాహనాల ఇవ్వరాదని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ తో పాటు, రహదారి నిబంధనలు ఉల్లంగిస్తే ఎంతటి వారైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవటం తప్పదని ఎస్ఐ లు కిషోర్ వర్మ, మరియు శంకరరావులు వాహనదారులకు హెచ్చరించారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏ పి స్ స్ డి సి ) సంస్థ.



**పాడేరు,పెన్ పవర్ జనవరి 25.**అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం లో జిల్లా ఉపాధి కార్యాలయం మరియు సీ డా ప్ సంయుక్త ఆధ్వర్యం లో జిమ్మెర్ పాలిటెక్నిక్ కాలేజీ.తలారిసింగి పాడేరు నియోజకవర్గం నందు ఈనెల 28.వ తేదీన (మంగళవారం) ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు 5.కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు %ణతీ%.పి.రోహిణి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి,(ఏ పి స్ స్ డి సి) సంస్థ తెలిపారు.ఈ మినీ జాబ్ మేళాలో యోకోహామ టైర్స్,నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, డెలివరీ,ముతూట్ ఫైనాన్స్ కంపెనీలు పాల్గొంటున్నాయి.
కావున జిల్లాలోని 18 సం,, నుండి 30సం,,మధ్య గల పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్,డిగ్రీ ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూ కు పాన్ కార్డు,ఆధార్ కార్డు పూర్తి సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు . ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10,000/- నుండి 16,000 వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.
ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ. యువకులు. సద్వినియోగ పరుచుకోవాలని %ణ=.
%పి.రోహిణి.జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, తెలిపారు. మరిన్ని వివరములకు %షుషు.ఋఅజూబఅఋఎ.ఖజూ.స్రశీజ.అఅ% లేదా6302 636 174,9398338105 సంప్రదించగలరు.

## పశువుల ఆరోగ్య స్థితి మెరుగు కై ఉచిత ఆరోగ్య శిబిరాలు.



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 25:** గ్రామాల్లో పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణ కై ప్రభుత్వం ఉచిత పశు శిబిరాలను నిర్వహిస్తుందని మండల పశు వైద్యాధికారి అర్ జె దుర్గాప్రసాద్ అన్నారు. మండలంలోని మల్లవరం, గడబపాలెంలలో డౌనూరు వెటనరీ వైద్యాధికారి ఆధ్వర్యంలో శనివారం ఆయా గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాల్లో 42 అనారోగ్య పశువులకు వైద్యం అందించారు.112 పెద్ద పశువులకు,26 పెయ్యాలకు,130 గొర్రెలకు మరియు మేకలకు నట్టల నివారణ చర్యలు చేపట్టారు. చింతపల్లి సీఏడిడిఎల్ సిబ్బంది అర్ అప్పలనాయుడు , సతీష్ అనారోగ్య పశువుల నుంచి రక్త నమూనాలను సేకరించారు. శాస్త్రీయ యాజమాన్యం పై, పశు పోషణలో కొన్ని మేలుకవలను రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెటనరీ అసిస్టెంట్ డి. శ్రీనివాస్ , ల్యాబ్ అసిస్టెంట్ అప్పలనాయుడు, ఏహెచ్ ఏ ప్రవీణ్, సత్యనారాయణ, గ్రామ పెద్దలు పాడి రైతులు పాల్గొన్నారు.

## దామనపల్లి పంచాయతీలో జాతీయ ఓటర్ దినోత్సవం



**గూడెం కొత్త వీధి / చింతపల్లి పెన్ పవర్ జనవరి 25:-** గూడెం కొత్తవీధి మండలం దామనపల్లి పంచాయతీ సర్పంచ్ కె రామకృష? ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ మన ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు చాలా పవిత్రమైనదని ఈ ఓటు హక్కు అనేది మన యొక్క తలరాతను మన భవిష్యత్తు పిల్లలు యొక్క తల రాతను మార్చుటకు ఇది సరైన ఆయుధమని. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకుని ఓటర్స్ కు నచ్చిన మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోడానికి ఇది సువర? అవకాశమని కాబట్టి ప్రతి ఒక్క పౌరులు ఓటు హక్కును వినియోగించుకోవాలని. అలాగే ఇంకా 18 సంవత్సరాలు నిండిన పౌరులు ఓటు హక్కు లేకపోయినట్లయితే ఓటు హక్కు చేయించుకోవాల్సిందిగా కోరడమైనది. అనంతరం సీనియర్ ఓటర్లను సన్మానం చేస్తూ. ముగ్గుల పోటీ నిర్వహించి విన్నర్లకు బహుమతి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వీఆర్వో రామారావు. బిఎల్వోలు సచివాల సిబ్బంది ఓటర్స్ పాల్గొన్నారు

## బిపెదవలస పంచాయితీ లో ఓటర్ల జాతీయ దినోత్సవం



**గూడెం కొత్త వీధి /చింతపల్లి పెన్ పవర్ జనవరి25:-** పెదవలస పంచాయతీ లో నిర్వహించిన ఓటర్ల జాతీయ దినోత్సవం వీఆర్వో ఆధ్వర్యంలో , స్థానిక సర్పంచ్ పి.క ృష? వంశీ వైస్. సర్పంచ్ కుమారి పాల్గొనారు గ్రామసర్పంచ్ మాట్లాడుతూ ఓటరుగా గర్విద్దాం..... సామాన్యుడు చేతిలోని వజ్రాయుధం ఓటు హక్కు, తమకు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం ఓటు హక్కు ద్వారానే లభిస్తుంది. ఓటరుగా దేశ రాజకీయ వ్యవస్థను మార్చే అవకాశం ఉన్నందుకు గర్వించాలి. ఓటు హక్కు నమోదు వినియోగంపై అవగాహన కల్పించే దిశగా ప్రతి సంవత్సరం జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారు.కావున ఈ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ద్వారా నచ్చిన మంచి నాయకుని ఎన్నుకోవచ్చు భారత రాజ్యాంగంలో 18 సంవత్సరాల నిండిన యువతి,యువకులకు ఓటు హక్కును కల్పించి . ఓటు హక్కు దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. అనంతరం పాఠశాల పిల్లలకు ముగ్గుల పోటీ ఏర్పాటు చేసి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక గ్రామపంచాయతీ, వార్డు మెంబర్స్ దేశెట్టి రాంబాబు, దొరబాబు, పెసా కమిటీ నాయకులు, దొరబాబు, ధనుర్జాయ్, గ్రామ సచివాలయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో శాశ్వత మౌలిక సదుపాయాలకు ప్రణాళిక సిద్ధం చేయ్యండి.

మండల విద్యాశాఖ అధికారి రాంబాబు.



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 25:** రానున్న విద్యా సంవత్సరం లో అన్నీ మారుమూల గ్రామాలతో సైతం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో నేటికీ లేని సౌకర్యాలతో పాటు, భవిష్యత్ లో అవసమైయ్యేనూతన పాఠశాలల ఏర్పాటు,మౌలిక సదుపాయాల కల్పనకై ఉపాధ్యాయులు తగిన ప్రణాళికలు సిద్ధం చేసి అందించాలని మండల విద్యాశాఖాధికారి ఎన్ రాంబాబు అన్నారు. కొయ్యూరు మండలంలో ఉన్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధనోపాధ్యాయులతో మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సి ఆర్పి లు చుక్కా భారత్, పరమేశ్. ఆదిలక్ష్మి, కళ్యాణ్ ల ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఆదేశించిన ఆదేశాలపై తెలియజేసారు. విద్యా పరంగా పిల్లలకు అవసరమైన పాఠశాలలో కల్పించే మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, భవనాలు, నూతన పాఠశాలల ఏర్పాటు, విధ్యారులకు ఎటువంటి విద్యా ను అందించాలి తదితర అంశాలపై నెలాఖరు లోగా తగిన ప్రణాళికలను తయారు సిద్దం చేసి అందించాలని ఎంఈ ఓ రాంబాబు ఆదేశించారు. అనంతరం వీటిపై మండల స్థాయి, జిల్లా స్థాయిల్లో నూతన ప్రణాళికలను పంపించాలని తెలిపారు. ఈ సమావేశంలో మండలంలో సి ఆర్ పి లు భారత్, పరమేశూ, ఆదిలక్ష్మి, పడల్ అన్నీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ హాస్పిటల్ లో పారిశుద్ధ్య కార్మికులకు కొత్త జీవో అమలు చెయ్యాలి



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 25:-** పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కొత్త జీవో అమలు చేసి ఆసుపత్రులలో పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని సిఐటియు అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. అల్లూరి జిల్లా పరిధిలోని పాడేరు, అరకు, ముంచంగిపుట్టు, చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రులలో గడచిన 20 ఏళ్లకు పైగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గత వైసీపీ ప్రభుత్వం 2019 లో 16 వేల రూపాయలు జీతాలు చెల్లిస్తామని చెప్పి జి.ఓ జారీ చేసినప్పటికీ పారిశుద్ధ్య కార్మికులకు నేటికీ గరిష్టముగా 10,200 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. నెలల తరబడి జీతాలు అందక, పీఎఫ్, ఈఎస్ఐ లు కార్మికుల నుండి వసూలు చేసినప్పటికీ సంబంధిత గుత్తేదారుడు (కాంట్రాక్టర్) పీఎఫ్, ఈఎస్ఐ సొమ్ము సక్రమంగా చెల్లించడం లేదని, తక్షణమే కాంట్రాక్టు విధానం రద్దు చేసి డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఈ) ద్వారా వేతనాలు చెల్లించాలని, అదే విధంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కొత్త జి.ఓ జారీచేసి కనీస వేస్తతం రూ.26వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో 100 పడకలకు సంబంధించి పారిశుద్ధ్య కార్మికులుగా కేవలం 20 మంది మాత్రమే పనిచేస్తున్నారని, పని భారం అధికమై వారు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని అధికారుల ద ృష్టికి తీసుకువచ్చినా, తమ సమస్య పరిష్కారం కాలేదని, ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కొత్త జీవోను తీసుకువచ్చి ఆసుపత్రి పారిశు కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందరరేగా పలు (కనీస వేతనం 26000 చెల్లించాలి. బకాయి పడ్డ వేతనాలు వెంటనే చెల్లించాలి, వేతనంలో కోతలు విధించకుండా పూర్తి వేతనం ఇవ్వాలి, వంద పడకలకు సరిపడా సిబ్బందిని నియమించాలి, కార్మికులకు గుర్తింపు కార్డులివ్వాలి, ప్రతినెలా మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలి, పని పరికరాలు, యూనిఫామ్ సక్రమంగా పంపిణీ చేయాలి, వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలి, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి, విశ్రాంతి గది సదుపాయం కల్పించాలి, మగవారికి షిఫ్ట్ డ్యూటీలు ఇవ్వాలి, తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి, కొత్త కార్మికులకు పిఎఫ్ నెంబర్లు ఇవ్వాలి, పిఎఫ్, ఈఎస్ఐ యాజమాన్యం సక్రమంగా చెల్లించాలి అనే పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పారిశుద్ధ్య కార్మికులతో కలసి స్థానిక ఆసుపత్రి సూపరిండెండెంట్ జి ప్రభావతికి ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, వైద్యాధికారి చంద్రశేఖర్, హెడ్ నర్స్, చిన్నయ్య పడాల్ తోపాటు మంగ వేణి, రిబిక, ఈశ్వరరావు, సుమన్, గున్నమ్మ, బేబీ, రామారావు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వనభసింగిలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



**వనభసింగి పంచాయతీ సర్పంచ్ లక్ష్మణ్.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 25.** మండలంలో గల వనభసింగి పంచాయితీ కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవం సర్పంచ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు ఓ ఆయుధం అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్ మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, పీసా కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్త, అంగన్వాడీ కార్యకర్త, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజేంద్రపాలెంలో ఓటర్ల జాతీయ దినోత్సవం...!

**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 25:** మండలంలోని రాజేంద్రపాలెం కస్తూర్బా గాంధీ పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ఈ సందరరేగా పలువురి వక్తలు మాట్లాడుతూ... ఓటరు గా గుర్తిద్దాం... సామాన్యుడు చేతిలోని వజ్రాయుధం ఓటు హక్కు తమకు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం ఓటు హక్కు ద్వారానే లభిస్తుంది. ఓటరు గా దేశ రాజకీయ వ్యవస్థను మార్చే అవకాశం ఉన్నందుకు గర్వించాలి, ఓటు హక్కు నమోదు వినియోగం పై అవగాహన కల్పించే దిశగా ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారు. భారత రాజ్యాంగంలో 18 సంవత్సరాల నిండిన యువతి యువకులకు ఓటు హక్కును కల్పించి ఓటు హక్కు దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. సీనియర్ సిటిజన్స్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ఎస్డిటి అప్పన్న, ఆర్ ఐ రాజన్న దొర, సత్యనారాయణ, ఎస్ఓ పరిమళ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కురెళ్ళగూడెం గ్రామంలో శాఖల వారి పనుల పురోగతిని సమీక్షించిన ప్రత్యేక అధికారి



**ఏలూరు జనవరి25 పెన్ పవర్:** జిల్లా కలెక్టర్, ఆదేశాల మేరకు భీమడోలు మండలం కురెళ్ళగూడెం గ్రామాన్ని దత్తత తీసుకున్న జిల్లా బి.సి వెల్ఫేర్, ఎంపవర్మేంట్ అధికారి, మండల ప్రత్యేకాధికారి ఆర్ వి నాగ రాణి శనివారం గ్రామములోని సచివాలయ అంగన్వాడి డ్వాక్రా వి ఏ ఓ,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మొదలగు శాఖల సిబ్బందితో వారి వారి శాఖల ప్రస్తుత పనుల వివరములను సమీక్షించారు.

ఈ సందర్భముగా గ్రామ ప్రజలు కురెళ్ళగూడెం గ్రామం లోని వివిధ అవసరములను ఈ విధముగా తెలియజేశారు. గ్రామములోని ప్రధాన మురుగబోదేను సిసి డ్రైన్ నిర్మించుట, గ్రామ ప్రధాన మార్గంలో కురెళ్ళ కేశవరావు గారి ఇంటి సమీపములో కల్వర్టు నిర్మాణం,ఎస్సీ కాలనీ నందు మినీ ఓ హెచ్ ఆర్ ట్యాంక్ నిర్మాణం, బోర్ వెల్ ఏర్పాటు,మంచినీటి చెరువు సమీపంలో మైక్రో ఫిల్టర్ ఏర్పాటు,మెయిన్ పైప్ లైన్, గ్రామంలో పైపులైను వేసి 30 సంవత్సరములు పైబడినందున మరమ్మత్తులు చేయుటకు ఇబ్బంది కలుగకుండా గ్రామము మొత్తం పైప్ లైన్ పునర్నిర్మాణానికి, కాలువ అవతల మినీ నిర్మాణము చేసి బోర్వెల్ ఏర్పాటు చేయించవలసినదిగా గ్రామస్తులు కోరి ఉన్నారు. దీనిపై మండల ప్రత్యేక అధికారి స్పందిస్తూ జల్ జీవన్ మిషన్ నందు మైక్రో ఫిల్టర్ బెడ్, కాలువ అవతల మినీ ఓ హెచ్ ఆర్ ట్యాంక్ నిర్మాణానికి మంజూరు అయిందని, ప్రస్తుతం టెండర్ దశలో ఉందని టెండర్ పిలిచిన వెంటనే పనులు ప్రారంభం అవుతాయని పంచాయతీ కార్యదర్శి వివరించారు. పంచాయతీ రాజ్ శాఖకు సంభందించి వివిధ ప్రదేశాలలో గ్రావెల్ రోడ్లు , సి సి రోడ్లు , వివిధ ప్రభుత్వ భవనములకు కాంపౌండ్ వాల్ మరీ ముఖ్యముగా శిధిలావస్థలో వున్న వంతెన రిటైనింగ్ వాల్ ను యుద్ధ ప్రాతిపదికన పునః నిర్మించాలని కోరగా మండల ప్రత్యేక అధికారి నాగ రాణి స్వయముగా సదరు రిటైనింగ్ వాల్ పరిస్థితి క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంబందిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.

గ్రామములో శుద్ధి చేసిన నీటిని అందించుటకు కష్టముగా ఉన్నందున గతములో ఇందిరా క్రాంతి పథం ద్వారా నిర్వహించిన వాటర్ ప్లాంట్ ను ప్రైవేటు వ్యక్తులు నిర్వహించుకొందుకు వీలుగా పంచాయతీ తీర్మానము ఇప్పించ్చవలసినదిగా ప్రత్యేక అధికారిని గ్రామస్తులు కోరారు. సదరు ప్లాంట్ నందు ఉన్న సామాగ్రిని కో-అపరేటివ్ సొసైటీ , భీమడోలు వారు ఇచ్చిన ఋణముతో నిర్మించినందున కో-అపరేటివ్ సొసైటీ, భీమడోలు వారికి పంచాయతీ కార్యదర్శిని లేఖ వ్రాసి వారి అనుమతితో సామాగ్రిని వేరొక ప్రదేశమునకు తరలించవలసినదిగా ఆదేశించారు. గ్రామములో శుద్ధి చేసిన నీటిని అందించుటకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# కెప్టెన్‌గా రోహిత్ శర్మ.. 2024 అత్యుత్తమ టీ20 జట్టు ఇదే



**హైదరాబాద్ పెన్ పవర్:** 2024 సంవత్సరానికి సంబంధించిన ఐసీసీ పురుషుల అత్యుత్తమ టీ20 జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు టీ20 వరల్డ్‌కప్ గెలుపు సారథి రోహిత్ శర్మ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈ జట్టులో నలుగురు భారత ఆటగాళ్లు చోటు సంపాదించారు. మిగిలిన ఏడుగురు.. ఏడు వేరువేరు దేశాలకు చెందినవారు.

**రో'హిట్'**

రోహిత్ శర్మ కెరీర్‌లో 2024 కలకాలం గుర్తుండిపోయే సంవత్సరం. దాదాపు 18 ఏళ్ల తరువాత రోహిత్ మరోసారి తన సారథ్యంలో దేశానికి టీ20 ప్రపంచ కప్ సాధించి పెట్టాడు. హిట్‌మ్యాన్ గతేడాది 11 మ్యాచ్‌ల్లో 42.00 సగటు, 160కి పైగా స్ట్రైక్ రేట్‌తో 378 పరుగులు చేశాడు.

ఐసీసీ మెన్స్ టీమ్ ఆఫ్ ది ఇయర్ 2024: రోహిత్ శర్మ (కెప్టెన్-భారత్), ట్రావిస్ హెడ్ (ఆస్ట్రేలియా), ఫిల్ సాల్ట్ (ఇంగ్లండ్), బాబర్ అజామ్ (పాకిస్థాన్), నికోలస్ పూరన్ (వికెట్ కీపర్), సికందర్ రజా (జింబాబ్వే), హార్దిక్ పాండ్యా (భారత్), రషీద్ ఖాన్ (ఆఫ్ఘనిస్థాన్), వనిందు హసరంగా (శ్రీలంక), జస్ప్రీత్ బుమ్రా (భారత్), అర్ష్‌దీప్ సింగ్ (భారత్).

ఓపెనర్‌గా మంధాన

ఇక వుమెన్స్ జట్టులో ముగ్గురు భారత ప్లేయర్లు చోటు దక్కించుకున్నారు. ఓపెనర్ స్మృతి మంధాన, వికెట్ కీపర్ రిచా ఘోష్, ఆల్ రౌండర్ దీప్తి శర్మ అత్యుత్తమ టీ20 జట్టులో భాగమయ్యారు. అత్యధికంగా భారత జట్టు నుంచి ముగ్గురు, దక్షిణాఫ్రికా నుంచి ఇద్దరికి చోటు దక్కింది. సౌతాఫ్రికా ప్లేయర్ ఎల్ వోల్వార్డ్ కెప్టెన్ గా ఎంపికైంది. ఐసీసీ ఉమెన్స్ %ు%20 టీమ్ ఆఫ్ ది ఇయర్ 2024: ఎల్ వోల్వార్డ్ (కెప్టెన్-దక్షిణాఫ్రికా), మారిజాన్ కాప్ (దక్షిణాఫ్రికా), స్మృతి మంధాన (భారత్), రిచా ఘోష్ (వికెట్ కీపర్-భారతదేశం), దీప్తి శర్మ (భారత్), చమరి అటపట్టు (శ్రీలంక), హేలీ మాథ్యూస్ (వెస్టిండీస్), నాట్ సెవార్డ్ బ్రంట్ (ఇంగ్లాండ్), మెల్లీ కర్ (ఆస్ట్రేలియా), ఓర్లా ప్రెండర్‌గాస్ట్ (ఐర్లాండ్), సాడియా ఇక్బాల్ (పాకిస్థాన్).

# ఐసీసీ టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ 2024.. కెప్టెన్‌గా రోహిత్.. జట్టులో మనోళ్లకు నలుగురికి చోటు!

- భారత్ నుంచి రోహిత్, హార్దిక్, బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లకు చోటు
- గతేడాది టీమిండియా టీ20 ప్రపంచకప్ గెలవడంలో రోహిత్ కీరోల్
- ఇదే టోర్నీ అనంతరం టీ20ల నుంచి వైదొలిగిన హిట్‌మ్యాన్

**హైదరాబాద్ పెన్ పవర్:** మెన్స్ టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ 2024ను తాజాగా ఐసీసీ ప్రకటించింది. ఈ జట్టుకు రోహిత్ శర్మను కెప్టెన్‌గా ఎంచుకుంది. ఈ జట్టులో భారత్ నుంచి రోహిత్‌తో పాటు హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లకు చోటు దక్కింది. కాగా, గతేడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఇందులో కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ అద్భుతంగా రాణించారు.

ఈ టోర్నీలో హిట్‌మ్యాన్ 378 పరుగులు చేశాడు. ఇదే టోర్నీ అనంతరం టీ20ల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించాడు. రోహిత్‌తో పాటు విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా కూడా ఈ టోర్నీ తర్వాత పొట్టి ఫార్మాట్‌కు అల్వీదా చెప్పిన విషయం తెలిసిందే. మెన్స్ టీ20 టీమ్-2024: రోహిత్ శర్మ (కెప్టెన్‌బీ భారత్), ట్రావిస్ హెడ్ (ఆస్ట్రేలియా), ఫిల్ సాల్ట్ (ఇంగ్లండ్), బాబర్ ఆజమ్ (పాకిస్థాన్), నికోలస్ పూరన్ (వికెట్ కీపర్‌బీ వెస్టిండీస్), సికందర్ రజా (జింబాబ్వే), హార్దిక్ పాండ్యా (భారత్), రషీద్ ఖాన్ (ఆఫ్ఘనిస్థాన్), వానిందు హసరంగ (శ్రీలంక), జస్ప్రీత్ బుమ్రా (భారత్), అర్ష్‌దీప్ సింగ్ (భారత్).




# ఆస్ట్రేలియన్ ఓపెన్.. మహిళల సింగిల్స్ విజేత మాడిసన్ కీస్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ విజేతగా అమెరికన్ క్రీడాకారిణి మాడిసన్ కీస్( నిలిచింది. శనివారం ప్రపంచ నెం. 1 ర్యాంకర్, డిఫెండింగ్ ఛాంపియన్ అరీనా సబలెంకాతో జరిగిన ఫైనల్లో పోరులో 6-3, 2-6, 7-5 తేడాతో విజయం సాధించి ట్రోఫీని ముద్దాడింది. అమెరికన్ టెన్నిస్ స్టార్‌కు ఇది తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్. 2017 యూఎస్ ఓపెన్ రన్నరప్‌గా నిలిచింది.

థ్రిల్లర్ మూవీ..

మొదటి రెండు సెట్లు చెరొకటి గెలవడంతో.. నిర్ణయాత్మక మూడో సెట్ థ్రిల్లర్ సినిమాను తలపించింది. ఒకొనక సమయంలో ఇద్దరూ 5-5తో సమంగా ఉన్నారు. ఆ సమయంలో తన ఆరో సర్వ్ నిలబెట్టుకున్న కీస్.. అరీనా సబలెంకా సర్వ్ బ్రేక్ చేసి 7-5తో మూడో సెట్ సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్ ఆఖరి పాయింట్ వరకూ ఉత్కంఠను తలపించింది. ఒత్తిడిని జయించిన కీస్.. ట్రోఫీతో పాటు 3.5 మిలియన్ డాలర్లు(భారత కరెన్సీలో దాదాపు రూ. 30 కోట్లు) ప్రైజ్ మనీ సొంతం చేసుకుంది.

అంతకుముందు కీస్.. సెమీఫైనల్లో ప్రపంచ నెం. ర్యాంకర్ 2 ఇగా స్వియాటెక్‌ను మట్టికరిపించింది. 5-7, 6-1, 7-6(8)తో విజయం సాధించి ఫైనల్లో అడుగుపెట్టింది.



## జాన్వీ ఈసారి కేర్ ఫుల్ గానే..!

అందాల భామ జాన్వి కపూర్ బాలీవుడ్ లో తన మెరుపులు మెరిపిస్తూనే సౌత్ సినిమాల మీద ఫోకస్ చేసింది. ఎన్ టీ ఆర్ దేవరతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన అమ్మడు ఆ సినిమాలో తంగం పాత్రలో నటించి మెప్పించింది. దేవర సినిమాలో జాన్వి కపూర్ కేవలం గ్లామర్ కి తప్ప అంత ప్రాముఖ్యత ఉన్న పాత్ర చేయలేదని తెలిసిందే. ఐతే సినిమాలో గ్లామర్ పరంగా అమ్మడు మార్కులు కొట్టేసింది.ఐతే తొలి సినిమా కాబట్టి దేవరలో జాన్వి కపూర్ ని ఓకే అనేశారు కానీ ప్రతి సినిమా ఇలా కేవలం గ్లామర్ కోసం మాత్రమే అనుకుంటే మాత్రం చాలా కష్టం. కేవలం గ్లామర్ షో చేయడానికైతే చాలామంది ఉంటారు. కానీ తమ నటనతో ప్రేక్షకులను మెప్పించిన వారే హృదయాల్లో స్థానం సంపాదిస్తారు. అందుకే కొందరు హీరోయిన్స్ కేవలం నటనకు మాత్రమే ప్రిఫరెన్స్ ఇస్తూ గ్లామర్ రోల్స్ కి దూరంగా ఉంటారు. జాన్వి కపూర్ అంతగా స్కిన్ షో చేయాలంటే ఫోటో షూట్స్ చేసినా సరిపోతుంది. కానీ ఆమె ఒరిజినల్ టాలెంట్ ఏంటన్నది తెలియాలంటే మాత్రం మంచి మంచి పాత్రలు పడాలి.. వాటిని ఆమె రక్తికట్టించాలి. సో దేవరలో ఆ ఛాన్స్ మిస్ అయ్యింది కాబట్టి ఆర్సీ 16 లో అయినా ఆమెకు మంచి రోల్ పడితే జాన్వి ఫ్యాన్స్ ఖుషి అయ్యే ఛాన్స్ ఉంటుంది. బుచ్చి బాబు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ తో వస్తుంది.మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమాకు ఏ.ఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్నారు. చిరంజీవి, శ్రీదేవిది సూపర్ హిట్ జోడీ కాగా వారి వారసులు రాం చరణ్, జాన్వి కపూర్ ల జంట తెర మీద ఎలాంటి అద్భుతాలు చేస్తుందో అని మెగా ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఫోజ్ కొట్టడంలో కేతిక తగ్గేదేలే

ఆకాశ్ పూరి 'రొమాంటిక్' చిత్రంతో కథానాయికగా పరిచయమైన ఉత్తరాది బ్యూటీ కేతిక శర్మ తనదైన అందం నటనతో మైమరిపించింది. నాగశౌర్య 'లక్ష్య' , వైష్ణవ్ తేజ్ సరసన 'రంగ రంగ వైభవంగా' చిత్రాలలోను నటించింది. ఇటీవల నితిన్ నటించిన రాబిన్‌హుడ్ లో అధీ ధా సర్‌ప్రైజ్ అనే ప్రత్యేక పాటలో నర్తించింది.సినిమాలు, కెరీర్ సంగతి అటుంచితే కేతికకు సోషల్ మీడియాల్లో అద్భుతమైన ఫాలోయింగ్ ఉంది. ఈ బ్యూటీ అందచందాలు, నటప్రతిభకు ప్రత్యేకించి ఫాలోవర్స్ ఉన్నారు. ఇన్ స్టాలో నిరంతర ఫోటోషూట్లతోను ఫ్యాన్స్ ని ఆకర్షిస్తూనే ఉంది. కేతిక తాజాగా ఇన్ స్టాలో ఓ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ని షేర్ చేసింది.కేతిక ఇదిగో ఇలా రిసార్ట్ లాంజ్‌లో తీరిగ్గా కెమెరాలకు ఫోజులిచ్చింది. రిలాక్స్‌డ్‌గా భంగిమలో కూచున్న కేతిక ఫై సొగసులను ఎలివేట్ చేసింది. ఈ ఫోటోషూట్ కి 'మంత్రము' అనే హ్యాష్ ట్యాగ్‌ని జోడించింది. కేతిక మంత్రముగ్ధం చేసే అందచందాలకు ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా షేర్ అవుతోంది.కెరీర్ మ్యాటర్ కి వస్తే.. కేతిక తదుపరి తెలుగు తమిళంలో కథలు వింటోంది. ప్రత్యేక గీతంలో నర్తించిన 'రాబిన్ హుడ్' త్వరలో విడుదల కానుంది. ఎం రాజేష్ దర్శకత్వంలో ఓ సినిమాకి సంతకం చేసింది. కానీ అధికారికంగా వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.



# మన్మథుడికే మతిపోగొట్టేసేలా.. ఆ లుక్కేంటి పాప

అక్షర గౌడ అందాలు చూస్తే సామాన్యులకే కాదు, ఏకంగా ఆ మన్మథుడికే మతి తప్పేస్తుంది. చూడగానే ఆకర్షించే అందం ఆమె సొంతం. కానీ, ఇండస్ట్రీలో క్లిక్ అవ్వాలంటే అందం ఒక్కటే సరిపోదు. కూసంత అదృష్టం కూడా ఉండాలి. అయితే, అందం ఎంత ఉన్నా, అక్షర గౌడకు అదృష్టం మాత్రం కాస్త తక్కువ అనే చెప్పాలి. సినిమాల సంగతి ఎలా ఉన్నా, ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో ఎలాంటి హద్దులు లేవనే చెప్పాలి. సోషల్ మీడియాలో తనకు నచ్చిన విధంగా ఫోటోలకు ఫోజులు ఇస్తూ, కుర్రాళ్లకు నిద్రలేకుండా చేస్తూ ఉంటుంది. తాజాగా కూడా ఓ ఫోటో షేర్ చేసింది. అందులో తన ఎద అందాలను ఎరగా వేసేసింది. మెస్సీ హెయిర్ తో పింక్ కలర్ బ్రాలో ఎద అందాలు క్లియర్ గా కనిపించేలా ఫోటోలకు ఫోజులు వ్వడం విశేషం. ఆ ఫోజులకు ప్రేక్షకులకు చెమటలు పట్టేస్తున్నాయి. ఈ ఒక్క ఫోటోనే కాదు, ఆమె సోషల్ మీడియా మొత్తం సోకుల జాతరే ఉంటుంది. చూసుకున్నోడికి చూసుకున్నంత అన్నట్లుగా తన సోకులను ఆరబోస్తూ ఉంటుంది. అందుకే ఈ బ్యూటీ కి ఫాలోయింగ్ కూడా ఎక్కువే. ఆమెకు కేవలం ఇన్ స్టాగ్రామ్ లో 469వేల మంది ఫాలోవర్స్ ఉన్నారు. కాగా,ఈ కన్నడ అందం, టాలీవుడ్ లో సెటిల్ అవ్వాలని చాలా ప్రయత్నించింది. ఏకంగా బోల్డ్ సీన్స్ లోనూ, గ్లామర్ ఒలకపోయడంలోనూ ఎలాంటి హద్దులు పెట్టుకోలేదు. కానీ, పాపం ఎందుకో క్లిక్ అవ్వలేదు. అక్షర గౌడ కన్నడ అమ్మాయి కాగా, అన్ని ఇండస్ట్రీల్లోనూ గుర్తింపు తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. 2011లో తన సినీ కెరీర్ ని ప్రారంభించింది. 2019లో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. నాగార్జున మన్మథుడు సినిమాలో ఓ కీలక పాత్రలో మెరిసింది. అందులో నాగార్జునకు ఏకంగా లిప్ లాక్ కూడా ఇచ్చింది. అప్పుడే అందరి దృష్టి ఆకర్షించింది. కానీ, ఆ మూవీ ఫ్లాప్ కావడం ఈ బ్యూటీ కెరీర్ పై దెబ్బ వేసింది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com